www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -90 బుధవారం 15 జులై 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు

# పూర్తి చేస్తాం



**ఇందిరమ్మ పాలనలో సంక్షేమం, అభివృద్ధి**

**గృహజ్యోతితో అర్హులందరికీ ఉచిత విద్యుత్ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**గద్వాల జిల్లాలో రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాలు ప్రారంభం**



**జోగులాంబ గద్వాలజూలై 14: (ప్రజావినికిడి):** పాలమూరు జిల్లాలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి వ్యవసాయానికి సాగునీరు అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్ లో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చాపర్ లో వచ్చిన డిప్యూటీ సీఎంకు**మిగతా 2లో...**

## ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఎంపిక

**కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవియాకు మంత్రుల కృతజ్ఞతలు**

**హైదరాబాద్,జూలై 14: (ప్రజావినికిడి):** 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణను ఎంపిక చేసినందుకుగాను కేంద్ర యువజన వ్యవహారాలు / క్రీడల శాఖ మంత్రి మన్సుక్ మాండవియాను రాష్ట్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర కార్మిక శాఖ **మిగతా 2లో...**

## ట్రంప్ యూటర్న్

**:హర్మూజ్ పై 20 శాతం టోల్ ప్రతిపాదన వెనక్కి!**



**ఢిల్లీ జూలై 14: (ప్రజావినికిడి):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హర్మూజ్ జలసంధి మీదుగా రవాణా అయ్యే సరుకులపై 20 శాతం సుంకం (టోల్) విధించాలన్న తన ప్రతిపాదనను ఆయన విరమించుకున్నారు. ఈ సుంకానికి బదులుగా గల్ఫ్ దేశాలతో భారీస్థాయిలో వాణిజ్య, పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకోనున్నట్లు **మిగతా 2లో...**




## ఏపీలో 'ఎస్ఐఆర్' గడువు పొడిగించిన ఈసీఐ..

**గడువును జులై 24 వరకు పెంచుతూ ఈసీఐ నిర్ణయం**

**రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి అభ్యర్థన మేరకు సవరించిన షెడ్యూల్ విడుదల**

**ఇప్పటివరకు 88 శాతం ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తి**

**అమరావతి,జూలై 14: (ప్రజావినికిడి):** ఏపీలో ఓటర్ల జాబితాకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ గడువును జులై 24వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. వాస్తవానికి ఈ గడువు నేటితో (జులై 14) ముగియాల్సి ఉంది. అయితే, క్షేత్రస్థాయిలో ప్రక్రియ ఇంకా పూర్తికానందున గడువును**మిగతా 2లో...**

### కాపు ఉద్యమ నేత

## ముద్రగడ కన్నుమూత

**చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి**



**హైదరాబాద్ జూలై 14: (ప్రజావినికిడి):** వైసీపీ నేత ముద్రగడ పద్మనాభరెడ్డి(73) మృతిచెందారు. అనారోగ్య సమస్యలతో చికిత్సపొందుతూ మంగళవారం సాయంత్రం 6 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. కిడ్నీ సమస్యలతో గత నెల 16న హైదరాబాద్ గచ్చిబౌలిలోని **మిగతా 2లో...**

## ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయండి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**




## ఆర్ఆర్ఆర్ పనులు ప్రారంభించాలి

**ఫ్యూచర్ సిటీ-బందరు పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ రహదారికి అనుమతులు**

**రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయ రహదారి నిర్మించాలి**

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**



**న్యూఢిల్లీజూలై 14: (ప్రజావినికిడి):** రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి ఇప్పటికే 95 శాతం భూసేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి కేంద్ర క్యాబినెట్ అనుమతి ఇప్పించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి గడ్కరీతో ఢిల్లీలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఆర్ఆర్ఆర్ రెండువైపులా ఏకకాలంలో పనులు ప్రారంభమైతే నిర్మాణం త్వరగా పూర్తవుందుని,

## అంతర్జాతీయ ప్రమాణాలతో విమానాశ్రయాలను నిర్మించండి

**ఎంఆర్‌వో, ఎయిర్ కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలి**

**కాకతీయ సంస్కృతికి అద్దం పట్టేలా వరంగల్ ఎయిర్‌పోర్టు**

**ఆదిలాబాద్ భూసేకరణా చేపడతాం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్‌జూలై 14: (ప్రజావినికిడి):** తెలంగాణ రాష్ట్రంలో నిర్మించనున్న వరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యూహాత్మకంగా, వాణిజ్యపరంగా ఈ రెండు విమానాశ్రయాలకు ఉన్న సానుకూల అవకాశాలు, పరిస్థితులను సీఎం వివరించారు. మంగళవారం ఢిల్లీలోని పౌరవిమానయాన శాఖ కార్యాలయంలో రాజీవ్ గాంధీ భవన్‌లో **మిగతా 2లో...**

## ఏసీబీ వలలో హెచ్ఎండీఏ ఉన్నతాధికారి..

**హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ రవీందర్‌పై ఏసీబీ కేసు**

**అక్రమాస్తుల ఆరోపణలపై ఏకకాలంలో సోదాలు**

**రికార్డుల ప్రకారం రూ.9.24 కోట్ల విలువైన ఆస్తులు గుర్తింపు**



**హైదరాబాద్ జూలై 14: (ప్రజావినికిడి):** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) చీఫ్ ఇంజనీర్ బి. రవీందర్‌పై తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు కేసు నమోదు చేశారు. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల నేపథ్యంలో మంగళవారం ఏకకాలంలో పలుచోట్ల సోదాలు నిర్వహించిన అధికారులు,**మిగతా 2లో...**

## మత్స్యకార కుటుంబాలకు జగన్ అండ





**ఒక్కో కుటుంబానికి 7లక్షల సాయం ప్రకటన**

**బోటు ప్రమాదం జరిగిన వెంటనే స్పందించని సర్కార్**

**ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది**

**మత్స్యకార కుటుంబాలకు జగన్ పరామర్శ**

**సర్కార్ తీరుపై మండిపడ్డ వైసిపి అధినేత**

**విశాఖపట్నం,జూలై 14: (ప్రజావినికిడి):** విశాఖలో బోటు ప్రమాదం జరిగిన వెంటనే చంద్రబాబు సర్కార్ ఎందుకు స్పందించలేదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. విశాఖలోని జబ్బర్‌తోటలో మత్స్యకార **మిగతా 2లో...**

# పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

**మొదటిపేజీ తరువాయి**

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు ఇతర జిల్లా అధికారులు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో అలంపూర్ నియోజకవర్గంలోని జులేకల్ కు చేరుకున్న భట్టి జులేకల్, పచ్చర్ల, పుల్లూరు, మేడికొండ ప్రాంతాల్లో నిర్మించిన 33/11 కేవీ ఉపకేంద్రాలను ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్య, పశుసంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ప్రారంభించారు. అనంతరం మల్దకల్ మండలం కుర్తిరావులచెరువు గ్రామానికి మంత్రులు చేరుకున్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో మంత్రులను సన్మానించారు. ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గంలో కుర్తిరావులచెరువుతోపాటు ఆరగిద్ద, తుమ్మలచెరువు, సోంపురం, పరుమాల, తురుకోనిపల్లి, పెద్దపాడు, ఉలిగేపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాలను మంత్రులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. గట్టు మండలం రాయపురం వద్ద రూ.48 కోట్ల నిధులతో 132/33 కెవి విద్యుత్ ఉప కేంద్రం, గద్వాల మండలం గోనుపాడు గ్రామం వద్ద రూ.3.05 కోట్ల నిధులతో జిల్లా స్టోర్స్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు ట్రాన్స్ ఫార్మర్లను



పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సీఎం రేవత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్ లో వలసలను సంపూర్ణంగా రూపుమాపి అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేశామన్నారు. అధికారంలోకి రాగానే గృహజ్యోతి పథకంలో అర్హులైన ప్రతి ఇంటికీ నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఏడాదికి రూ. 20 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు అందజేస్తున్నా మన్నారు. రాబోయే ఐదేండ్లలో రూ. లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించడమే ధ్యేయంగా ముందు కెళ్తున్నామన్నారు. ఇటీవల రైతుల ఖాతాల్లో రూ. 9,000 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేశామని తెలిపారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల ఉచిత బీమాను వర్తింప చేస్తున్నామన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందించడం, వడ్లకు రూ. 500 బోనస్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో రూ.10 లక్షల వైద్య సేవలు వంటి పథకాలు ప్రజాపాలనలోనే సాధ్యమన్నారు. ఎంపీ మల్లు రవి పుట్టిన రోజు సందర్భంగా అభిమానులతో కలిసి కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ చైర్మెన్ గట్టు తిమ్మప్ప, గొర్రెలు, మేకల అభివద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ సరిత, గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ హనుమంతు, మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్, టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి పాటిల్, సంస్థ డైరెక్టర్లు శివాజీ, నరసింహులు, రూరల్ జోన్ సీఈ బాలస్వామి, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఇన్‌చార్జి ఎస్‌ఈ నాగరాజు, డీఈ రవి ప్రసాద్ పాల్గొన్నారు.

# ఏపీలో 'ఎస్ఐఆర్' గడువు పొడిగించిన ఈసీఐ..

**మొదటిపేజీ తరువాయి**

పెంచాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) చేసిన విజ్ఞప్తికి ఈసీఐ సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు సవరించిన కొత్త షెడ్యూల్‌ను విడుదల చేసింది.

**గడువు పెంపునకు దారితీసిన కారణాలు**

గత నెల రోజులుగా ఏపీ వ్యాప్తంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సరిచూసే ఎస్ఐఆర్ ప్రక్రియను చేపట్టారు. జులై 13 నాటికి దాదాపు 88 శాతం ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ మాత్రమే పూర్తయింది. నిర్దేశిత గడువు సమీపిస్తున్నా ప్రక్రియ వంద శాతం పూర్తికాకపోవడంతో, గడువును పొడిగించాలని పలు రాజకీయ పార్టీలు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాను కోరాయి. పార్టీల విజ్ఞప్తులు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న సీఈవో.. ఎస్ఐఆర్ ప్రక్రియను సమగ్రంగా పూర్తి చేసేందుకు మరింత సమయం అవసరమని పేర్కొంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ఈ అభ్యర్థనను పరిశీలించిన ఈసీఐ, గడువు పొడిగింపునకు అంగీకారం తెలిపింది.

**సవరణలో వెల్లడైన కీలక గణాంకాలు**

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా బీఎల్‌వోలు మొత్తం 4,16,26,144 ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. సోమవారం నాటికి 3,69,50,812 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేశారు. ఈ ప్రక్రియలో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా 14,19,644 మంది ఓటర్లు మరణించినట్లు అధికారులు గుర్తించారు.

అలాగే, ఉపాధి, వివాహం, ఇతర కారణాలతో 12,14,994 మంది ఓటర్లు తమ చిరునామా నుంచి శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు తేలింది. బీఎల్‌వోలు సర్వేకు వెళ్లిన సమయంలో 7,26,425 మంది ఓటర్లు ఇళ్ల వద్ద అందుబాటులో లేరని నివేదికలో పేర్కొన్నారు. ఇంకా 9 శాతానికి పైగా ప్రక్రియ పూర్తి కావాల్సి ఉండటంతో, పొడిగించిన గడువులోగా వంద శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

**సవరించిన షెడ్యూల్ వివరాలు**

కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన కొత్త షెడ్యూల్ ప్రకారం సవరించిన తేదీలు ఈ విధంగా ఉన్నాయి:

ఎస్ఐఆర్ ప్రక్రియ చివరి తేదీ: జులై 24

ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురణ: జులై 31

అభ్యంతరాలు, చేర్పులు, మార్పుల స్వీకరణ: జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు

అభ్యంతరాలు, దరఖాస్తుల పరిష్కారానికి గడువు: సెప్టెంబరు 28

ఓటర్ల తుది జాబితా అధికారిక ప్రచురణ: అక్టోబరు 3

ఈ పొడిగించిన గడువుతో ఓటర్ల జాబితాను మరింత కచ్చితంగా, తప్పులు లేకుండా రూపొందించేందుకు అవకాశం లభించిందని అధికారులు భావిస్తున్నారు. ముసాయిదా జాబితా విడుదలైన తర్వాత పౌరులు తమ వివరాలను సరిచూసుకుని, ఏవైనా అభ్యంతరాలుంటే నిర్దేశిత సమయంలోగా తెలియజేయాలని ఎన్నికల సంఘం సూచించింది.

# మత్స్యకార కుటుంబాలకు జగన్ అండ

**మొదటిపేజీ తరువాయి**

కుటుంబాలను ఆయన మంగళవారం పరామర్శించారు. బోటు ప్రమాదంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్ జగన్‌కు తమ కష్టాన్ని మత్స్యకారులు చెప్పుకున్నారు.. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. ఈ నెల 1న ఏడుగురు మత్స్యకారులు వేటకు వెళ్లారు. కేవలం పది మైళ్ల దూరంలోనే ఘటన జరిగింది. జులైన 4న చిన్నా ఫోన్‌చేసి ఇంటికొస్తున్నామని చెప్పాడు. దురదృష్టవశాత్తు ఫోన్ చేసిన కాసేపటికే బోటు ప్రమాదం జరిగింది. ఫిషరీస్ అధికారులు కూడా స్పందించలేదని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బోటు ప్రమాదం జరిగిందని అధికారులకు మెసేజ్ చేశారు. రాత్రి 10:30కి కలెక్టర్, మెరైన్ సీఐకి మెసేజ్ పెట్టారు. వెంటనే స్పందిస్తే గంటల్లోనే మత్స్యకారులు దొరికేవారు. వెంటనే కోస్ట్‌గార్డ్ వచ్చి ఉంటే ఐదుగురైనా బతికేవారు. ఈనెల 5న చైనా బోటు సిబ్బంది చిన్నాను కాపాడారు. తప్పుడు జరిగింది కాబట్టే త్రీమెన్ కమిటీ వేశారు. త్రీమెన్ కమిటీ నివేదిక అంతా తప్పుల తడక. చంద్రబాబు ప్రభుత్వానికి మానవత్వం ఉందా? అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఘటన జరిగిన వెంటనే ఒక్క అధికారి రాలేదు. ఉత్తరాంధ్ర మంత్రులు ఒక్కరు కూడా రాలేదు. బాధితులను ఫిషరీష్ మంత్రి కూడా పరామర్శించలేదు. బాధితుల వద్దకు మంత్రులను పంపాలని సీఎంకు తెలియదా?. రాత్రికి రాత్రే స్పందిస్తే మత్స్యకారులు బతికేవారు. ఎక్స్ గ్రేషియా కింద అరకొర సాయం చేశారు. బాధితులకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఏడుగురు మత్స్యకారులకు కుటుంబాలకు పరిహారం అందాలన్నారు. 5 లక్షలు ముష్టి వేస్తున్నావా.. ప్రతి కుటుంబానికి కోటి రూపాయలు, కొత్త ఇల్లుమన ప్రభుత్వం వచ్చాక నెలలోపే ఆదుకుంటాం. గతంలో మా ప్రభుత్వంలో మత్స్యకారులకు భరోసా ఉండేది. 2018 పాదయాత్రలో మత్స్యకారులకు ఇచ్చిన మాట నెరవేర్చాం. పాక్‌లో చిక్కుకున్న మత్స్యకారులను సేఫ్‌గా తీసుకొచ్చాం అని వైఎస్ జగన్ గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో మత్స్యకారుల కోసం 10 ఫిషింగ్ హార్బర్‌లకు శ్రీకారం చుట్టాం. మరో 6 ఫిష్ ల్యాండ్‌పనులు కూడా చేపట్టాం. ఈ రోజు ఫిషింగ్ హార్బర్‌లను స్కామ్‌లతో అమ్మేస్తున్నారు. ఏపీలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు. ప్రభుత్వ స్కూల్ పిల్లలకు బుక్స్, యూనిఫాంలు లేవు. రాష్ట్రంలో రైతు రో÷–డడెక్కే పరిస్థితి ఉంది. ప్రజలతో బాబు చెలగాటమాడుతున్నారు' అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఒక్కో కుటుంబానికి 7లక్షల సాయం ప్రకటన**

మత్స్యకార కుటుంబాలకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక సాయం ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు దీని గురించి వివరాలు తెలిపారు. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.7 లక్షల చొప్పున అందిస్తామని కేకే రాజు చెప్పారు. ఈ డబ్బును వైఎస్సార్‌సీపీ తరఫున అందిస్తామని అన్నారు. ప్రాణాలతో బయటపడ్డ చిన్నా కుటుంబాన్ని కూడా ఆదుకుంటామని వివరించారు. చిన్నా కుటుంబానికి రూ.7 లక్షల సాయం చేస్తామని చెప్పారు. ఇటీవల విశాఖ తీరంలో జరిగిన బోటు ప్రమాదంలో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. అదే ప్రమాదంలో మృత్యువుతో పోరాడి ప్రాణాపాయం నుంచి బయటపడిన కారి చిన్నాను కూడా వైఎస్ జగన్ పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో

# విమానాశ్రయాలను నిర్మించండి

**మొదటిపేజీ తరువాయి**

రామ్మోహన్ నాయుడుతో సీఎం.రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ విమానాశ్రయ పనులపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. రైలు, రోడ్డు మార్గాలతో అనుసంధానమై ఉండడంతో పాటు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఇతర పరిశ్రమలతో వరంగల్ కీలక నగరంగా ఉందని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో పారిశ్రామికంగా మరింతగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి తెలియజేశారు. ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంతోపాటు నల్లగొండ జిల్లాలకు కేంద్రంగా వరంగల్ ఉంటుందని అన్నారు. వరంగల్ విమానాశ్రయంలో ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్), ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



ఇప్పటికే భూ సేకరణ పూర్తి చేసిన కారణంగా వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కోరారు. 2028, జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్ట్ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లపై కేంద్ర మంత్రి, సీఎం చర్చించారు. వరంగల్‌కు ఘనమైన చరిత్ర ఉన్నందున, కాకతీయ చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా డిజైన్లు ఉండాలని భావిస్తున్నట్టు సీఎం తెలిపారు. అందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సుముఖత వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఎయిర్ పోర్ట్‌తో పాటు పౌర విమానాశ్రయం నిర్మించాలని రామ్మోహన్ నాయుడును సీఎం కోరారు. రెండు ఎయిర్‌పోర్టులకు అవసరమైన భూమిని సేకరిస్తామని సీఎం చెప్పారు. వరంగల్ విమానాశ్రయంలో మాదిరే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోనూ ఎంఆర్‌వో, ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు నెలకొల్పాలన్నారు. వరంగల్, ఆదిలాబాద్ రెండు విమానాశ్రయాల్లోనూ విమాన శిక్షణ సంస్థలను నెలకొల్పాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హుస్సేన్ సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీకి సీ ప్లేన్‌లు నడిపే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కేంద్ర మంత్రి సీఎంకు సూచించారు. సమావేశంలో నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రెటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్, పౌరవిమానయాన శాఖ కార్యదర్శి మురళీధర్ మోహోల్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మెన్ విపిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాపు ఉద్యమ నేత ముద్రగడ కన్నుమూత

**మొదటిపేజీ తరువాయి**

ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆయన చేరారు. అప్పటి నుంచి అక్కడ ముద్రగడకి చికిత్స జరుగుతోంది. అయితే సాయంత్రం పరిస్థితి విషమించడంతో ముద్రగడ పద్మనాభరెడ్డి ప్రాణాలు కోల్పోయారు. ముద్రగడ స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి. 1953 జనవరి 22న ఆయన జన్మించారు. 1978లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. తన జీవిత కాలంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా, ఒకసారి ఎంపీగానూ ఆయన పని చేశారు. ముఖ్యంగా కాపు ఉద్యమ నేతగా ఆయనకు మంచి గుర్తింపు లభించింది. తండ్రి మరణానంతరం 1977లో ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 1978లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. జనతా పార్టీ తరఫున ప్రత్తిపాడు నుంచి విజయం సాధించారు. 1982లో తెదేపాలో చేరిన ముద్రగడ.. 1983, 1985, 1989 ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్టీఆర్ క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. అనంతరం ఆ పదవితో పాటు తెదేపాకు రాజీనామా చేశారు. ప్రజారక్షణ సమితి, తెలుగునాడు పార్టీలను ముద్రగడ పద్మనాభం స్థాపించారు. 1999లో కాకినాడ నుంచి ఎంపీగా గెలుపొందారు. కాపు ఉద్యమ నేతగా గుర్తింపు పొందిన ఆయన.. ఆ సామాజిక వర్గ రిజర్వేషన్ల కోసం దీక్ష చేశారు. 2016లో తునిలో కాపు ఐక్య గర్జన సభ నిర్వహించారు.

## ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఎంపిక

**మొదటిపేజీ తరువాయి**

మంత్రి వివేక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి , రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిలు కలిసి ధన్యవాదములు తెలిపారు. 2026లో నిర్వహించనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణను ప్రకటించిన అనంతరం హైదరాబాద్ కు వచ్చిన కేంద్రమంత్రి మన్సుక్ మాండవియను మంత్రి వాకిటి శ్రీహరి కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కేంద్రం ప్రోత్సాహంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను క్రీడారంగంలో అగ్రగామిగా నిలుపుతామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేసారు.

# ట్రంప్ యూటర్న్

**మొదటిపేజీ తరువాయి**

ఆయన ప్రకటించారు. ప్రతిపాదించిన కేవలం 24 గంటల వ్యవధిలోనే ట్రంప్ తన నిర్ణయాన్ని మార్చుకోవడం గమనార్హం. మంగళవారం సోషల్ మీడియా వేదికగా ట్రంప్ ఈ వివరాలను వెల్లడించారు. "మధ్యప్రాచ్య దేశాల నేతలతో జరిపిన ఫలవంతమైన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఒప్పందాలను భారీ డీల్స్‌గా అభివర్ణించిన ఆయన, ఇవి ఇరుపక్షాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. ఈ ఒప్పందాల ద్వారా అమెరికాలో మరిన్ని కర్మాగారాలు, తయారీ ప్లాంట్లు ఏర్పాటవుతాయని, తద్వారా అధిక వేతనాలతో కూడిన లక్షలాది ఉద్యోగాలు సృష్టించబడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిజానికి సోమవారం నాడే ట్రంప్ ఈ సుంకం విధింపు ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. హార్మూజ్ జలసంధికి అమెరికా సంరక్షకుడిగా వ్యవహరిస్తుందని, ఈ కీలక మార్గంలో భద్రత కల్పించేందుకు అయ్యే వ్యయాన్ని తిరిగి రాబట్టేందుకే ఈ సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతల నెలకొన్న నేపథ్యంలో, ప్రపంచ చమురు రవాణాలో ఐదో వంతు వాటా కలిగిన ఈ జలసంధి భద్రత కోసం ఇటువంటి చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ సుంకం ప్రతిపాదనపై గల్ఫ్ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. దీనివల్ల అంతర్జాతీయ వాణిజ్యం, ఇంధన విపణిపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయా దేశాలు భావించాయి.

మరోవైపు, ఈ జలసంధిపై అమెరికా ఆధిపత్యాన్ని సహించేది లేదని ఇరాన్ హెచ్చరించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ తన నిర్ణయాన్ని సమీక్షించుకుని, సుంకం విధింపు కంటే ఆర్థిక దౌత్యానికే మొగ్గు చూపారు.

## ఏసీబీ వలలో హెచ్ఎండీఏ ఉన్నతాధికారి..

**మొదటిపేజీ తరువాయి**

రికార్డుల ప్రకారం సుమారు రూ.9.24 కోట్ల విలువైన అక్రమాస్తులను గుర్తించారు.

ఏసీబీ వెల్లడించిన వివరాల ప్రకారం, అవినీతి నిరోధక చట్టం 1988 (2018 సవరణ)లోని సెక్షన్ 13(1)(బీ), 13(2) కింద రవీందర్‌పై కేసు నమోదైంది. ఆయన నివాసం, కార్యాలయంతో పాటు బంధువులు, బినామీలకు సంబంధించిన మరో తొమ్మిది ప్రాంతాల్లో అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీగా స్థిరాస్తులు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. వీటిలో కొండకల్, కిష్టాపూర్, పసమాముల గ్రామాల్లో రూ.38.89 లక్షల విలువైన ఐదు ఓపెన్ ప్లాట్లు, నార్సింగి, నానక్‌రాంగూడలో రూ.2.07 కోట్ల విలువైన నాలుగు ఫ్లాట్లు, కొండాపూర్ మసీద్ బండలో రూ.3 కోట్ల విలువైన జీ+4 భవనం, మోకిలలో రూ.1.33 కోట్ల విలువైన సెమీ-ఫినిష్డ్ విల్లా ఉన్నాయి. ఈ ఆస్తుల మార్కెట్ విలువ పత్రాల్లో చూపిన దానికంటే చాలా రెట్లు అధికంగా ఉంటుందని ఏసీబీ అంచనా వేస్తోంది.

వీటితో పాటు రూ.3.82 లక్షల నగదు, బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.45.06 లక్షలు, రూ.36.7 లక్షల విలువైన 1.44 కిలోల బంగారు ఆభరణాలు, 12.5 కిలోల వెండి వస్తువులు, నాలుగు వాహనాలు, ఇతర గృహోపకరణాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రవీందర్‌ను అరెస్ట్ చేసి హైదరాబాద్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని, మరిన్ని ఆస్తుల వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు వెల్లడించారు.

## ఆర్ఆర్ఆర్ పనులు ప్రారంభించాలి

**మొదటిపేజీ తరువాయి**

నిర్మాణ వ్యయం తగ్గుతుందని సీఎం తెలిపారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధానికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మిస్తామని ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్నందున వెంటనే ఆ రహదారికి అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్‌కు 12 వరుసల రహదారి మంజూరు చేస్తే హైదరాబాద్-విజయవాడల మధ్య 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను బందరు పోర్ట్‌కు సరకు రవాణా వేగవంతమవుతుందని సీఎం వివరించారు. మన్ననూరు-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి అటవీ శాఖ అనుమతులు ఇప్పించేందుకు కృషి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్‌ధరీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. నల్లమల అభయారణ్యం, శ్రీశైలం ఆలయం, శ్రీశైలం జలాశయాలు ఈ కారిడార్ పరిధిలో ఉంటాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ఉన్న రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా మంచిర్యాల నుంచి హైదరాబాద్‌కు ఆరు వరుసల ప్రత్యామ్నాయ రహదారికి అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యామ్నాయ రహదారికి అవసరమైన భూ సేకరణ తాము చేపడతామని సీఎం తెలిపారు. ఈ ప్రత్యామ్నాయ రహదారి వ్యవసాయ, వ్యాపారపరంగా నూతన అవకాశాలను సృష్టిస్తుందని సీఎం తెలిపారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్ దితరులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయండి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్,జూలై 14: (ప్రజావినికిడి):** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా అందజేసిన ఎన్యూరేషన్ ఫారాలను వెంటనే పూర్తి చేసి బిఎల్‌ఒలకు వెంటనే అందజేసి మీ యొక్క ఆమూల్యమైన ఓటుహక్కును కాపాడుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఐఎఎస్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. బిఎల్‌ఒలు అందజేసిన ఫారాల్లో ఎలాంటి తప్పులు లేకుండా పూరించి, ఫోటోలను అతికించి బిఎల్‌ఒలకు అందించాలని సిఇఒ కోరారు. ఎన్యూమరేషన్ ఫారంలో తప్పనిసరిగా ఓటర్ సంతకం, తేదీతో పాటు బిఎల్‌ఒల సంతకం ఉండేలా చూసుకోవాలని సూచించారు. బిఎల్‌ఒలు ఓటర్లకు అందజేసిన రెండు ఎన్యూమరేషన్ ఫారాల్లో ఒకటి బిఎల్‌ఒలకు ఇవ్వాలని, మరొకటి ఓటర్ భద్రపరుచుకోవాలని పేర్కొన్నారు. పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను బిఎల్‌ఒలకు ఇస్తేనే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో ఓటరు పేరు నమోదు అవుతుందని స్పష్టం చేశారు. 2002 ఓటరు జాబితాలో ఓటర్ వివరాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా నింపాలని, ఒకవేళ అటువంటి వివరాలను లేకపోయిన ప్రస్తుత వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాలను నింపి బిఎల్‌ఒలకు అందజేయాలన్నారు. రాష్ట్రంలోని మొత్తం3,38,26,448 మంది ఓటర్లలో ఇప్పటివరకు 1,66,70,610 మంది ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను సమర్పించారు. సర్ పక్రియ జూన్ 25 నాడు ప్రారంభమైందని, మరో పది రోజుల్లో ఈ పక్రియ ముగుస్తుందని, ఓటర్లు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే బిఎల్‌ఒలకు అందజేయాలని సూచించారు.

# వంగ మధుసూదన్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

**చంపాపేట్; జూలై,14, (ప్రజా వినికిడి):** ఈ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ,వంగ మధుసూదన్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలు నచ్చిన, మెచ్చిన నాయకుడు.నేను స్వయంగా ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నప్పుడు ప్రజల కళ్లల్లో కన్నీళ్లు చూశాను.వేలాదిగా ప్రజలు వచ్చి ఆయనకు కడచూపు చూసిన తీరు చూస్తే, ఒక ఎమ్మెల్యే కంటే ఎక్కువ మంది వచ్చారని అనిపించింది.ఈ ప్రాంతంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించే సందర్భంగా వారి కుమారుడు సిద్ధార్థ్ రెడ్డి గారిని చూసి ఆనందంగా ఉంది.నాకు అత్యంత ఎక్కువ పరిచయమైన నాయకుడు వంగ మధుసూదన్ రెడ్డి.నిజంగా ఆయన కొంచెం వీక్‌గా కనిపిస్తే, “ఏం మధు.. కొంచెం వీక్‌గా కనిపిస్తున్నావు, ఏమన్నా అయిందా?“ అని అడిగేవాడిని.కానీ చివరివరకు కూడా తనకు క్యాన్సర్ ఉందనే విషయం నాకు చెప్పలేదు.ఒకే మనిషిలో ఎన్నో గొప్ప గుణాలు చూశాను.ఆయన మంచి భక్తుడు. ఆధ్యాత్మిక నమ్మకాలు ఉన్న వ్యక్తి.ఆయన ఆరడుగుల మనిషి కాకపోయినా, అపారమైన సాహసం ఉన్న వ్యక్తి.దానధర్మాలు చేయడంలో ముందుండేవారు “మనకు ఏమి వస్తది అన్నా... పోయేటప్పుడు ఇదే మిగులుతుంది“ అని చెప్పేవారు.ఆయన నిర్మించిన ఆలయంలో నాలాంటి వారిని కూడా గంటల తరబడి భజన చేయించి స్ఫూర్తినిచ్చిన వ్యక్తి.ఈ స్పిరిచువాలిటీ, సాహసం ఉన్నప్పటికీ ఆయన గొప్పతనం ప్రజలకు ఏదో ఒకటి చేయాలనే తపన.నేనున్నా..నువ్వు ఎమ్మెల్యే కాదు,మంత్రి కూడా కాదు. ఇన్ని పనులు ఎలా చేస్తావు మధు?“ అని నేను అడిగితే, అభివృద్ధి పనుల కోసం వందల కోట్ల రూపాయలు తీసుకొచ్చేవాడు.మొదటిసారి నేను గెలిచిన తర్వాత కూడా, కాంగ్రెస్ వాళ్ల దగ్గరకు వెళ్లి నిధులు తీసుకొచ్చానని చెప్పి చూపించేవాడు.ఎల్బీనగర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు గెలిస్తే అభివృద్ధి ఎలా జరుగుతుందో చరిత్ర సృష్టించారు.వంగ మధుసూదన్ రెడ్డి, కొప్పుల



నరసింహారెడ్డి, మధుకర్,జీవన్ కలిసి వందల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు తీసుకొచ్చారు.

భారతీయ జనతా పార్టీ నాయకులు కేవలం సిద్ధాంతాలు చెప్పేవాళ్లు మాత్రమే కాదు, అభివృద్ధి కూడా చేయగలరని నిరూపించారు.వంగ మధుసూదన్ రెడ్డి ఎప్పుడూ “నాకు ఒక్కసారి ఎమ్మెల్యే కావాలి అన్నా... నేను ఖచ్చితంగా ఎమ్మెల్యే అవుతాను“ అని చెప్పేవారు.దురదృష్టవశాత్తు ఆ కోరిక తీరకుండానే మనందరినీ విడిచి వెళ్లిపోయారు.55-56 సంవత్సరాల వయసు అంటే చాలా చిన్న వయసు. రాజకీయంగా గొప్ప నాయకుడిగా ఎదుగుతున్న సమయంలో భగవంతుడు ఆయనను మన నుంచి దూరం చేయడం బాధాకరం.వంగ సిద్ధార్థ్ తన తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్తారని నమ్మకం ఉంది.ఆయన మాట్లాడే తీరు చూస్తే ఒక సీనియర్ రాజకీయ నాయకుడిలా అనిపించింది.మనిషి పుడతాడు, గిడతాడు.కానీ కొద్దిమందినే చరిత్ర గుర్తుంచుకుంటుంది.మానవ సేవే మాధవ సేవ అని నమ్మి తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన నాయకుడు వంగ మధుసూదన్ రెడ్డి.ఆ వారసత్వాన్ని,ఆ కమిట్‌మెంట్‌ను కొనసాగించే బాధ్యత సిద్ధార్థ్ తీసుకుంటారని విశ్వాసం ఉంది.పార్టీ తప్పకుండా వారి కుటుంబానికి సంపూర్ణ అండగా ఉంటుంది.సిద్ధార్థ్ కూడా తన తండ్రిలా ఎదగడానికి పార్టీ అండగా ఉంటుందని మాట ఇస్తున్నాను.వంగ మధుసూదన్ రెడ్డి ఆశయాలను



గుర్తు చేసుకోవడమే నిజమైన నివాళి.జయంతులు,వర్ధంతులు జరుపుకోవడం కంటే ఆయన ఆశయాలను అమలు చేయడమే మన బాధ్యత.నేను మొదటిసారి ఎంపీగా వచ్చినా, ఎన్నో సంవత్సరాల అనుబంధం ఉన్నట్టుగా ఈ ఎల్బీనగర్ నియోజకవర్గంతో అనుబంధం ఏర్పడింది.రాబోయే రోజుల్లో కూడా ఈ పార్లమెంట్ పరిధిలో అత్యధిక ఓట్లు ఇచ్చే నియోజకవర్గంగా ఎల్బీనగర్ నిలుస్తుంది.ఇక్కడ చెల్లేది ధర్మం మాత్రమే, న్యాయం మాత్రమే అని నిరూపించిన నియోజకవర్గం ఇది.ఈ గొప్ప చరిత్రను నిలబెట్టుకోవడం అంత సులువు కాదు.కానీ ఈ నియోజకవర్గ ప్రజలు ఆ వారసత్వాన్ని నిలబెట్టారు.నేను వందలసార్లు ఇక్కడికి వచ్చి ప్రజలతో మమేకమయ్యాను.ప్రజలు మా మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే మా కర్తవ్యం.కాళ్లకు ముల్లు గుచ్చుకున్నా ప్రజలకు సేవ చేసే వాడే నిజమైన నాయకుడు.వంగ మధుసూదన్ రెడ్డి ఆ విధంగా ప్రజలకు సేవ చేశారు.రేపు సిద్ధార్థ్ కూడా అదే విధంగా ప్రజలకు సేవ చేస్తారని మీకు మాట ఇస్తున్నాను.వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం,శక్తిని ఇవ్వాలని కోరుకుంటూ, వంగ మధుసూదన్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించారు.

# సొంత ఖర్చులతో విద్యార్థులకు యూనిఫాం, షూలు పంపిణీ చేసిన ఉపాధ్యాయులు

**పాఠశాల అభివృద్ధికి రూ.20 వేల విరాళం - ప్రతి తరగతి గదిలో ఫ్యాన్లు ఏర్పాటు చేస్తానన్న గోవర్ధన్ యాదవ్**







**షాద్ నగర్,(ప్రజావినికిడి):**ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ఉపాధ్యాయులు ముందుకు వస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చని ఫారూఖ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ మాధ్యమం) ఉపాధ్యాయులు మరోసారి నిరూపించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు తెల్లని యూనిఫాంలు, షూలు,బెల్టులు, టైలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మండల విద్యాశాఖ అధికారి మనోహర్, పీఆర్‌టీయూ టీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్, వార్డు కౌన్సిలర్ కర్ణాటక మురళీమోహన్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను కొనియాడిన అతిథులు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యూటీఏ రాష్ట్ర అధ్యక్షులు పాఠశాల అభివృద్ధి కోసం రూ.20 వేల విరాళాన్ని అందజేశారు. అలాగే గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ, పాఠశాలలోని ప్రతి తరగతి గదిలో తన సొంత ఖర్చుతో ఫ్యాన్లు ఏర్పాటు చేయిస్తానని ప్రకటించారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ, పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలన్నింటినీ స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల అంకితభావం వల్లే ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు వస్తోందని,గత ఏడాది పదో తరగతి ఫలితాల్లో ఈ పాఠశాల సాధించిన విజయాన్ని అభినందించారు.అనంతరం అతిథులు ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యూటీఏ రాష్ట్ర నాయకులు ఖాజా కుతుబుద్దీన్, షకీల్ అహ్మద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, యూటీఏ ఉపాధ్యక్షుడు అన్సారీ అహ్మద్ బజాహర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ మాక్సూద్ ఖాన్, సీనియర్ పాత్రికేయుడు మన్సూర్ ఖాన్, ఏఏపీసీ చైర్‌పర్సన్ కుర్షీద్ బేగం, మాజీ ఎస్‌ఎంసీ చైర్మన్ మహమ్మద్ బవజీర్, ఆర్‌యూపీపీటీఎస్‌ఆర్‌ఆర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ దార్ల రాఘవేంద్రాచారి, ఉపాధ్యాయులు నీరజ, మల్లికార్జున్, షాజహాన్ బేగం, అభిదా బేగం, మజర్ ఉన్నీసా బేగం,గౌసియా బేగం,రేష్మ బేగం, నసీం బేగం, సంగీత, మంజుల, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్, గద్వాల్ నియోజకవర్గాల్లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన

**పాల్గొన్న: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్,(ప్రజావినికిడి);** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనీ అలంపూర్,గద్వాల్ నియోజకవర్గాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పర్యటనలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ శ్రీ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.ఈ పర్యటనలో భాగంగా మొదట వడ్డేపల్లి మండలంలోని జూలెకల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అనంతరం మల్దేకల్ మండలంలోని కూర్తిరావాల చెరువు గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.ఈ సందర్భంగా జూలెకల్ గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ,

రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒకేసారి రూ.9,000 కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం ప్రభుత్వ చిత్తశు



ద్ధికి నిదర్శనమని అన్నారు. రైతులకు ఎలాంటి విద్యుత్ ఇబ్బందులు తలెత్తకుండా అలంపూర్,

గద్వాల్ నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున విద్యుత్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా 12 నూతన సబ్‌స్టేషన్లు,భారీ సంఖ్యలో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు ద్వారా రైతులకు నాణ్యమైన,నిరంతర విద్యుత్ సరఫరాఅందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

గతంలో అసాధ్యమని భావించిన రైతు రుణమాఫీని అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆత్మబంధువుగా నిలిచిందని,రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన



లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.రాష్ట్ర అబ్కారీ, పర్యాటక,

సాంస్కృతికశాఖమంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమాభివృద్ధి,మత్స్య, యువజన సర్వీసులు,మరియు క్రీడల శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ సరిత తిరుపతయ్య, స్థానిక పార్లమెంట్ సభ్యులు మల్లు రవి,అలంపూర్ నియోజక ఇంచార్జీ సంపత్,తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై పోలీసులకు బీఆర్ఎస్ ఫిర్యాదు



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీశ్ రావు తదితర బీఆర్ఎస్ నాయకులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసినట్లు పేర్కొంటున్న వివాదాస్పద, అన్-పార్లమెంటరీ వ్యాఖ్యలను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపు మేరకు బీఆర్ఎస్ శ్రేణులు షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లలో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, బీఆర్ఎస్ నాయకుల రక్తాన్ని పంటలపై చల్లితేనే పంటలు పండుతాయంటూ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు హింసను ప్రేరేపించే విధంగా ఉన్నాయని ఆరోపించారు. ఇటువంటి వ్యాఖ్యలు రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందువల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)2023 నిబంధనల ప్రకారం తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను బీఆర్ఎస్ శ్రేణులు తమ ఫిర్యాదులో కోరారు.అలాగే ప్రజాస్వామ్య విలువలను కాపాడేలా చట్టం ముందు అందరూ సమానమే అన్న సూత్రాన్ని పాటిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పెసా గ్రామసభ తీర్మాణాన్ని అమలు చేయాలి

**అదనపు కలెక్టర్ మహేందర్ జీ ని కలిసిన.చింతూరు ఆదివాసీలు.**

**పెసా గ్రామసభ తీర్మాణాన్ని అమలు చేయకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం..**

**ఏఎన్ ఎస్ మండల అధ్యక్షులు మొడెం నాగరాజు..**



**వాజేడు,జులై 15,(ప్రజావినికిడి):** రాష్ట్ర ప్రభుత్వం ఐదో షెడ్యూల్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా అంగన్వాడీ ఆయా, టీచర్ ఉద్యోగాల భర్తీ కి నోటిఫికేషన్ ఇచ్చిందని ఆదివాసీ నవనిర్మాణ సేన వాజేడు మండల అధ్యక్షులు మొడెం నాగరాజు ఆరోపించారు. ఇటీవలే ప్రభుత్వం విడుదల చేసిన అంగన్వాడీ ఆయా టీచర్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ వల్ల షెడ్యూల్ చట్టాల ఉల్లంఘన జరిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం లో నయినా ఎస్సి లకు 15 శాతం,ఓబీసీ లకు 27 శాతం రిజర్వేషన్ ఉందన్నారు. దేశంలో ఎక్కడికి వెళ్లిన ఎస్టీ లకు 6 శాత మే అని, ఏజెన్సీలో ఒకప్పుడు వంద శాతం ఉండేది అన్నారు. ఆదివాసీల విద్య, ఉద్యోగ రిజర్వేషన్ విధానాలనుఓర్వలేని రాజకీయాపార్టీలు వలస గిరిజనేతరులు కుట్రలు చేస్తున్నారని అన్నారు. వాజేడు మండలం లోని చింతూరు గ్రామం లో అంగన్వాడీ ఆయా,టీచర్ ఉద్యోగాలు ఎస్సి గిరిజనేతరులకు కేటాయించడం వల్ల స్థానిక ఆదివాసీలకు అన్యాయం జరిగిందన్నారు. అందుకే పెసా చట్టం ద్వారా లభించిన స్వయం నిర్ణయాధికారం, స్వయం పాలనా అధికారాలను సద్వినియోగం చేసుకొని పెసా గ్రామసభ ద్వారా ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించి నట్టు నాగరాజు తెలిపారు. గ్రామం లో పెసా గ్రామసభ పెట్టి ఎస్టీ మహిళకు కేటాయించాలని ఆదివాసీలు ఏక గ్రీవంగా తీర్మానించి నట్టు వివరించారు. మంగళవారం ఆదివాసీలు పెసా గ్రామసభ తీర్మాణాన్ని ములుగు అదనపు జిల్లా కలెక్టర్ మహేందర్ జీ ని కలిసి తీర్మానం అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి తమ గ్రామం లో ఎస్టీ మహిళలకు మాత్రమే కేటాయించేలా సవరనలతో కూడిన నోటిఫికేషన్ ఇవ్వాలని వినతిపత్రం లో కోరినట్టు తెలిపారు. ప్రభుత్వం పట్టించుకోక పోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం లోని ఐదో షెడ్యూల్ పాలనను నిర్లక్ష్యం చేసి జర్నల్ పాలనా కొనసాగించడం వల్ల ఆదివాసీలకు అన్యాయం జరుగుతోందన్నారు.షెడ్యూల్ ఏరియాలో జరిచేసిన ఉద్యోగ ప్రకటనను తక్షణమే ఉపసంహరించు కోకపోతే ఉద్యమిస్తాం అని హెచ్చరించారు

## బైరామల్‌గూడ ఫ్లైఓవర్ కింద ఆట స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**మంగళవారం రోజు ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బైరామల్‌గూడ ఫ్లైఓవర్ కింద ఏర్పాటు చేసిన ఆట స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి యువత రాత్రి వేళల్లో కూడా సౌకర్యవంతంగా,సురక్షితంగా ఆటలు ఆడుకునేందుకు అవసరమైన హైమాస్ట్/ఎల్ఈడీ లైటింగ్‌ను గతంలోనే ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.త్వరితగతిన అట్టి లైటింగ్ కనెక్షన్ ఇవ్వాలని ఫోన్లో అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ యువతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం.రాత్రి సమయంలో కూడా సురక్షితంగా ఆటలు ఆడుకునేలా నాణ్యమైన లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు ఆట స్థల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలను చేపడతాం.అలాగే కొన్ని క్రీడా పరికరాలు విరిగిపోవడం జరిగింది అని వాటిని వెంటనే రిపేర్ చేయించాలని ఆదేశించారు.క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకునే అవకాశం కల్పించడమే మా లక్ష్యం“ అని తెలిపారు.

# ఏబీవీపీ  కళాశాలలు బంద్ విజయవంతం

**విద్యారంగ సమస్యల పరిష్కారం వరకు పోరాటం కొనసాగుతుంది**

**ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు ప్రభుత్వ కుట్ర..**




**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు షాద్నగర్ లోని అన్ని కళాశాలల బంద్ విజయవంతం రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లపై ఆధారపడి చదువుకుంటున్నారని కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని,4.5మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఇక్కడి విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలసవెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు.గతంలో ఉన్న ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తుంగలో తొక్కుతూ పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నదని, మా ప్రభుత్వంలో బకాయిలు చెల్లించడంతో పాటుగా,గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజులు చెల్లిస్తామని చెప్పిన నేటి ముఖ్యమంత్రి తానే విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ విషయం కోర్టు మెట్లు ఎక్కిందనీ అన్నారు.ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వం కలిసి ఆడుతున్న నాటకంలో విద్యార్థులు బలి అవుతున్నారని,బడ్జెట్ కాలేజిలు సైతం మూతపడుతున్నాయని, పొట్టకూటి కోసం లెక్చరర్ గా మారిన నిరుద్యోగులు ఆత్మహత్యలుచేసుకుంటున్నారని దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు.రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ అనేవి విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం వేసే బిక్ష కాదన్నారు. రీయింబర్స్ మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నారనినిరసన చేస్తే లాఠీచార్జీలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని,కానీ తెలంగాణ విద్యార్థులకు ఇవి కొత్తేమీ కాదన్నారు.
రేవంత్ రెడ్డి మాట తప్పారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి అంకురార్పణ చేస్తామని,అన్ని కళాశాల ప్రాంగణాలు, విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలై కాంగ్రెస్ పార్టీకి మరణశాసనం రాస్తాయన్నారు. పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ రాక్షసానందం పొందుతున్న రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు, పవన్,కోమల్,రాహుల్, భార్గవ్,శివ,నందు,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్-2026 ఫారాలను సకాలంలో సమర్పించాలి..

**ఓటర్లకు షాద్ నగర్ ఆర్డీఓ సరిత విజ్ఞప్తి..**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ), మండల తహసీల్దార్ లేదా షాద్నగర్ పట్టణ పరిధి వారు మున్సిపల్ అధికారికి వెంటనే అందజేయాలని 84-షాద్నగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఆర్డీఓ,ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్వో) ప్రజలకు విజ్ఞప్తి చేశారు.విడుదల చేసిన ప్రకటనలో,డివిజన్ పరిధిలోని ఓటర్లందరికీ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని తెలిపారు. ప్రజలు సమర్పించే ఫారాలను అధికారులు బీఎల్ఓ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేయాల్సి ఉన్నందున, గడువులోపు ఫారాలను అందజేసి సహకరించాలని కోరారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్న ఈఆర్వో,అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసి ఓటర్ల జాబితాలో పేరు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ఆలస్యం చేయకుండా ఎస్ఐఆర్-2026 కార్యక్రమంలో భాగస్వాములై ఎన్నికల ప్రక్రియ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బూ బకసురుల చేతుల్లో ఇనాం భూములు

**ఇనాం భూములను కొని వక్ర మార్గాన (ఓ ఆర్ సి)సర్టిఫికెట్లు తెచ్చుకొని సహజనం వనరులను చరపెడుతున్న వైనం**

**హైవే రోడ్డు అనుకొని అక్రమ ప్రహరీ -చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగము**

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలోని అలీసాబ్ గూడ శివారులోని సర్వే నెంబర్ 28/అఆ,29/ఇ,30లలో నరసింహచారి అనే వ్యక్తి అతని భార్య పైన కొనుగోలు చేసిన పై సర్వే నెంబర్ లోని భూమి లింగారెడ్డిగూడ గ్రామానికి చెందిన బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన ఇనం భూములను వక్రమార్గాన కొనుగోలు చేసి డబ్బులు ఏర చూపి ప్రభుత్వ అధికారులతో కుమ్మక్కై రైతుల పేరిట(ఓఆర్ సి)లను పొంది భూమిలో సహజ ప్రవహించే నీటికి అడ్డుగా జాతీయ రహదారి వద్ద కల్వర్టుకు అడ్డుగా ప్రహరీ నిర్మించడం జరిగింది. షాద్ నగర్ పాత జాతీయ రహదారి వెడల్పు 60 మీటర్లు కాగా ఒక వైపు 30 మీటర్ల ఉండవలసిన చోట కేవలం 14 మీటర్లకే రోడ్డును పరిమితం చేసి ప్రీకాస్ట్ వల్ నిర్మించడం జరిగింది.




రహదారి అవతల వైపున గల లింగారెడ్డిగూడ గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే భీష్వ కిష్టయ్యకు సంబంధించిన భూమిలోకి పైకుంటల నుండి నీటి ప్రవాహం లేకపోవడంతో పంటలు వేయలేని పరిస్థితి వస్తుందని అందువల్ల సంబంధిత శాఖ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోర్టును ఆశ్రయించగా పిటిషన్ నెంబర్ (27292/2024) ద్వారా కోర్టు వారు.ఆర్&బి శాఖ,ఇరిగేషన్ శాఖ,రెవెన్యూ తదితర సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేసిన డిప్యూటీ ఇ ఇ ఇరిగేషన్ కరుణ శ్రీ,ఫరూక్ నగర్ తహసిల్దార్ కే.గోపాల్,సర్వేయర్ భీమ్లా నాయక్, పర్యటన చేసి నరసింహమూర్తికి అనుకూలంగా రిపోర్టు ఇవ్వడం జరిగింది.(నాలాకు) అడ్డుగా నిర్మించిన ప్రీ కాస్ట్ వాళ్లను తొలగించాలని ఇట్టి విషయంపై గతంలో ప్రభుత్వ ఇరిగేషన్ శాఖ,ఆర్&బి శాఖ అధికారులను కలిసి ఫిర్యాదు చేసిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే,టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు తెలిపారు.ఈ విషయంపై అసిస్టెంట్ ఇరిగేషన్ ఇంజనీర్ డీ.రవీందర్ రెడ్డితేదీ:9/9/2024 రోజున ఫరుక్ నగర్ తహసిల్దార్ కి,షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ కి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి




వీరమోనికుంట అల్లిసాబ్ గుడా విలేజ్ లో గల సహజ నేటి ప్రవాహానికి నేషనల్ హైవే 7 వద్ద కల్వర్టుకు అడ్డుగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయాలని ఇరిగేషన్ యాక్ట్ (1357) ద్వారా తెలపడం జరిగింది.ఈ విషయంపై ఇప్పటివరకు సంబంధిత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్ధం.

## ఓఆర్ఆర్పై డివైడర్ను ఢీకొట్టి కారు బోల్తా..

**డెంటల్ విద్యార్థిని  దుర్మరణం, మరొకరికి తీవ్ర గాయాలు**



**శంషాబాద్, (ప్రజావినికిడి): జులై 14,**పెద్ద గోల్కొండ టోల్గేట్ సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం చోటు చేసుకుంది.ఈ ప్రమాదంలో డెంటల్ విద్యార్థిని అమూల్య అక్కడికక్కడే మృతిచెందగా, ఆమె స్నేహితుడు సిద్ధార్థ కి తీవ్రంగా గాయాలు తగిలి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు ఈ ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ కు చెందిన అద్దంకి అమూల్య వయస్సు 21(డెంటల్ విద్యార్థిని), 14.07.2026 రాత్రి 1:30 గంటల సమయంలో తన స్నేహితుడు సిద్ధార్థ తో కలిసి తన (టీఎస్ 09ఈఎక్స్4976) కారు లో ఇంటి నుండి శంషాబాద్ చూడడానికి వెళ్లి అక్కడ కొంత సమయం గడిపి అక్కడ నుండి మళ్ళీ తిరిగి ఇంటికి వస్తుండగా దారి మరిచి పెద్ద అంబర్ పెట్ వైపు వెళ్లే మార్గం వైపు వెళ్తుండగా, పెద్ద గోల్కొండ టోల్గేట్ సమీపంలో ఉదయం 6:00 గంటల సమయంలో అమూల్య నడుపుతున్న కారు అదుపుతప్పి రోడ్డుకు కుడివైపు ఉన్న డివైడర్ను ఢీ కొట్టి తిరిగి అవతలి వైపు శంషాబాద్ వైపు వెళ్లే రోడ్డుపై బోల్తా పడగా అమూల్య తలకు చేతులకు అలాగే ఇతర శరీర భాగాలకు బలమైన రక్త గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందింది. తన పక్కన సీటులో కూర్చున్న సిద్ధార్థ కి బలమైన గాయాలు తగిలి హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంషాబాద్ పోలీసులు తెలిపారు.

# డాక్టర్ మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షాద్నగర్ కాంగ్రెస్ నేతలు..

**హైదరాబాద్లోని స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు**

**పూలమాలలు, శాలువా, బొకేతో ఘన సన్మానం..**






**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ మల్లు రవి 76వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్లోని ఆయన స్వగృహంలో షాద్నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇబ్రహీం, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పొగాకు ప్రకాష్, ఫరూఖ్నగర్ యువ కాంగ్రెస్ నాయకుడు ముబారక్ అలీ ఖాన్,కొల్లూరు ఖాజా,చెన్నగల్ల జంగయ్య తదితరులు డాక్టర్ మల్లు రవిని పూలమాలలు, బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "పిలిస్తే పలికే నేతగా,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా డాక్టర్ మల్లు రవి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో విశేష సేవలు అందించారు. కార్యకర్తల వెన్నంటే నిలిచి వారి శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేసే నాయకుడు మల్లు రవి" అని కొనియాడారు. మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ, డాక్టర్ మల్లు రవి రాజకీయ నాయకుడిగానే కాకుండా సామాన్య ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే ప్రజానాయకుడని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని,యువతకు ఆదర్శంగా నిలిచే నాయకుడని పేర్కొన్నారు. నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధితో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలో విద్య, వైద్యం,మౌలిక వసతులు,రైతు సంక్షేమం కోసం ఆయన విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు.
డాక్టర్ మల్లు రవి సంపూర్ణ ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకుంటూ ప్రజలకు మరింత సేవ చేయాలని వారు ఆకాంక్షించారు



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సిద్ధాపూర్ నమ్మలేని నిజాలు..!?

- మొదలుపెట్టింది బిఆర్ఎస్.. కొనసాగిస్తుంది కాంగ్రెస్..
- అధికార పార్టీయే రోడ్డెక్కిన వేళ..
- ప్రభుత్వాన్ని దోషిని చేసేందుకు "బిఆర్ఎస్" పోరాటం..
- కాంగ్రెస్, బిఆర్ఎస్ దొందు దొందే అంటూ బిజెపి ఆరాటం..
- ఎమ్మెల్యేతో సహా ప్రతిపక్ష నేతలందరూ సిద్దాపూర్ బాధితులే..
- డంపుయార్డు నిర్ణయంతో కాంగ్రెస్ లో అలజడి..
- ఎట్టి పరిస్థితులను వద్దంటూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన..
- ప్రభుత్వం దిగి వస్తుందా..?
- ఓవైపు బిఆర్ఎస్.. మరోవైపు బిజెపి పార్టీల నిరంతర ఆందోళనలు..
- అసలు సిద్ధాపూర్ డంపు యార్డ్ కు "శ్రీకారం" చుట్టిన వాళ్ళెవరూ..?
- ప్రజలు గ్రహించాల్సిన అవసరం ఉందా లేదా..?
- కాలుష్యకార పరిశ్రమలను సిద్దాపూర్ లో పెట్టాలని ఉత్తర్వులు ఇచ్చిన వారు ఎవరు..?
- మొదటి జీవో ఇచ్చింది ఎవరు.. తదుపరి జీవోతో పంచాయతీ ఎవరిది..?
- 2018లో వచ్చిన జీవో మాట ఏమిటి..?











**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
సాధారణంగా ప్రభుత్వాలు పాలిస్తుంటాయి.. ప్రతిపక్షాలు ఆందోళన చేస్తుంటాయి..
కానీ షాద్ నగర్ నియోజకవర్గం రూటే వేరు.. ఇక్కడ గత ప్రభుత్వంతోపాటు నేటి ప్రభుత్వం ఇచ్చిన ఊహించని షాక్, ఊహకందని జీవోలతో ఈ ప్రాంతం ఉలిక్కిపడుతుంది. ప్రతిపక్ష బీఆర్ఎస్, బిజెపి,ఇతర పార్టీలు ఆందోళన చేపడుతున్నాయి అంటే అర్థం ఉంది..మరి కాంగ్రెస్ పార్టీ అధికార పార్టీ సైతం కూడా రోడ్డుపై ఆందోళనకు దిగింది అంటే ? అర్థం ఏంటి..? సమస్య ఎవరు మొదలుపెట్టారు ఎక్కడ ముగించాలి..? సిద్ధాపూర్ పై నమ్మలేని నిజాలు ప్రజలు తెలుసుకోవాల్సి ఉంది. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న మీడియా తన వంతు పాత్ర కూడా పోషించాల్సిన సమయం ఆసన్నమైందనే చెప్పాలి.ఎవరు సిద్దాపూర్ పై పగబెట్టారు ఎవరు కరుణిస్తున్నారు. వీటికంతటికి కారణం ఎవరు..? అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు జబ్బలు చరుచుకుంటూ సిద్దాపూర్ డంప్ యార్డ్ వద్దు అంటూ రోడ్డుపైకి ఆందోళనకు రావడం పోలీసులు వారిని వారించడం, అదుపులోకి తీసుకోవడం ఇలాంటి చర్యలు
దేనికి సంకేతాలుగా పరిగణించవచ్చుకాంగ్రెస్ వర్గాలు ప్రభుత్వం పైనే ఎదురుదాడికి దిగాయి.. ఎమ్మెల్యేతో సహా నాయకులు ఆందోళనలో పడడమే కాకుండా ప్రతిపక్షాలకు దీటుగా సమాధానం చెప్పేందుకు ప్రయత్నిస్తున్నాయి.ప్రజల ఒత్తిడి భవిష్యత్ రాజకీయాల దృశ్యా వాళ్ళు కూడా ఆందోళనకు దిగాల్సిన పరిస్థితి నెలకొంది. కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో జీవో 641 ద్వారా ఎకో టౌన్,లేదా డంప్ యార్డ్ ఏర్పాటు చేయడమే ఇందుకు కారణం. దీనివల్ల అధికార కాంగ్రెస్ పార్టీకి పట్టు ఉన్న కొత్తూరు, నందిగామ ప్రాంతాలలో నియోజకవర్గంలో వ్యతిరేకత వచ్చే పరిస్థితి ఉండడంతో కాంగ్రెస్ నాయకులు రంగంలోకి దిగారు. సిద్దాపూర్ భూములలో డంప్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్నారు. అధికారంలో ఉన్న పార్టీయే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనకు పూనుకోవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిందనీ రాజకీయ విశ్లేషకులు ప్రజలు అంటున్నారు. ఇలాంటి కష్టం ఏ అధికార పార్టీకి కూడా రాకూడదని రాజకీయ మేధావులు అభిప్రాయపడుతున్నారు.

**ఆనాటి ప్రభుత్వంలో ఈ అంశంలో ఏం చెప్పారంటే..?**
**సిద్దాపూర్ భూములు కాలుష్య పరిశ్రమల తరలింపుకే..!**

2018లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టీఎస్ఐఐసీ పత్రాలతో వెలుగులోకి కీలక వివరాలు ఓసారి పరిశీలిస్తే..
ఓఆర్ఆర్ వెలుపల కాలుష్య పరిశ్రమల ఏర్పాటుకు 233.10 ఎకరాల భూ సేకరణ ప్రతిపాదన రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో ప్రభుత్వ,అసైన్డ్ భూములను పరిశ్రమల పార్కు కోసం సేకరించాలన్న ప్రతిపాదన వెనుక అసలు ఉద్దేశం కాలుష్య పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వెలుపలికి తరలించడమేనని 2018 నాటి టీఎస్ఐఐసీ అధికారిక పత్రాలు వెల్లడిస్తున్నాయి. 2018 జూలై 24న టీఎస్ఐఐసీ ల్యాండ్స్ వింగ్ విడుదల చేసిన ఇంటర్ ఆఫీస్ మెమోతో పాటు జోనల్ మేనేజర్ డి.రవి జిల్లా కలెక్టర్‌కు పంపిన ఫారం-బీ పత్రంలో, సిద్దాపూర్ గ్రామ సర్వే నంబర్లు 361,252, 278లో మొత్తం 233 ఎకరాల 10 గుంటల ప్రభుత్వ,అసైన్డ్ భూమిని పరిశ్రమల పార్కు కోసం సేకరించాలని కోరారు.
ఈ పత్రాల్లో »»Shifting of Polluted Industries to outside ORR»» (ఓఆర్ఆర్ వెలుపల కాలుష్య పరిశ్రమలను తరలించడం) అనే ఉద్దేశాన్ని స్పష్టంగా పేర్కొన్నారు. ఇందుకోసం భూమి గుర్తింపు పూర్తయిందని, భూ సేకరణ ప్రక్రియను తెలంగాణ భూ సేకరణ చట్టం-2017 ప్రకారం వేగవంతం చేయాలని అప్పటి జిల్లా కలెక్టర్‌ను కోరారు.అలాగే పరిశ్రమల ప్రాజెక్టును భూ సేకరణ చట్టంలోని కొన్ని నిబంధనల నుంచి మినహాయించాలని ప్రభుత్వం పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖకు 2018 జూలై 23న లేఖ రాసినట్లు కూడా పత్రాల్లో ప్రస్తావించారు.

## ఎందుకీ పరిస్థితి..?

సిద్ధాపూర్ వ్యవహారంపై కొన్ని నమ్మలేని నిజాలు నమ్మి తీరాల్సిందే.. ఎవరు చెప్పినా కాకమ్మ కహానీలు కాకుండా వాస్తవంగా ఆయా ప్రభుత్వాలు ఎలాంటి జీవోలు ఇచ్చాయి ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నాయి వాటి లోతుల్లోకి కూడా వెళ్లి పరిశీలించాల్సిన అవసరం ఉంది. సిద్దాపూర్ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పారిశ్రామిక ప్రగతి కోసం రైతుల నుంచి భూములు సేకరించి పెట్టారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు వెలుపల కాలుష్య పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు 2018లో జీవో ఇచ్చిన మాట వాస్తవం.అప్పటి సంబంధిత అధికారులు దీనికి సంబంధించిన ఉత్తర్వులను కూడా సంబంధిత శాఖలకు జారీ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సిద్దాపూర్ భూములను కాలుష్యకర పరిశ్రమలకు కేటాయిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు..దీనికి సంబంధించిన ఉత్తర్వులు కూడా ఇప్పుడు వెలుగుచూస్తున్నాయి. సిద్దాపూర్ వ్యవహారాన్ని రాజకీయ కోణంతో కాకుండా సామాజిక కోణంతో ఆయా పార్టీలు చూస్తే ఈ తంటా ఉండదు. ఎవరి ప్రాబల్యం కోసం వాళ్లు డంపింగ్ యార్డ్ వ్యవహారాన్ని అడ్డం పెట్టుకొని డ్రామాలు చేస్తున్నారని మరికొందరు అంటున్నారు. రాజకీయ అంశంగా పరిగణించకుండా సామాజిక అంశంగా చూసి ఎవరి హయాంలో ఏం జరిగింది అసలు సిద్దాపూర్ ప్రాంతాన్ని మొదట ఎవరు కాలుష్యకార పరిశ్రమల కోసం ఎంపిక చేశారు అన్న ప్రధానాంశం ఇప్పుడు తెరపైకి వచ్చింది.

### ఇక వీటికి జత చేసిన వివరాల ప్రకారం..

సిద్దాపూర్ తదితర గ్రామాల పరిధిలో మొత్తం 330.34 ఎకరాల భూమి అందుబాటులో ఉండగా, అందులో 233.10 ఎకరాలు అసైన్డ్ భూమి,97.24 ఎకరాలు ప్రభుత్వ భూమిగా నమోదైనట్లు పేర్కొన్నారు.ఈ అధికారిక పత్రాలు వెలుగులోకి రావడంతో సిద్దాపూర్ భూముల సేకరణ ప్రతిపాదన, కాలుష్య పరిశ్రమల తరలింపు అంశంపై
నమ్మలేని నిజాలు వెలుగుచూస్తున్నాయి.
ప్రస్తుతం ఈ వెలుగు చూసిన పత్రాలకు సంబంధించిన తాజా పరిస్థితులపై స్థానిక ప్రజలు, రైతులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

### సిద్దాపూర్‌లో 233.10 ఎకరాల భూ సేకరణకు టీఎస్ఐఐసీ ప్రతిపాదనకు మరో లేఖ..

2018 లేఖ వెలుగులోకి
పరిశ్రమల పార్కు ఏర్పాటుకు కలెక్టర్‌కు టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ ప్రతిపాదన
రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో పరిశ్రమల పార్కు ఏర్పాటు కోసం ప్రభుత్వ/అసైన్డ్ భూముల సేకరణకు సంబంధించిన 2018 నాటి టీఎస్ఐఐసీ అధికారిక లేఖ మరొకటి కూడా వెలుగులోకి వచ్చింది.2018 ఆగస్టు 9 తేదీతో టీఎస్ఐఐసీ శంషాబాద్ జోన్ జోనల్ మేనేజర్ డి.రవి,అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు పంపిన లేఖలో సిద్దాపూర్ గ్రామ సర్వే నంబర్లు 361, 252, 278లో మొత్తం 233 ఎకరాలు 10 గుంటల ప్రభుత్వ/అసైన్డ్ భూమిని పరిశ్రమల పార్కు స్థాపన కోసం సేకరించాలని ప్రతిపాదించారు.
తెలంగాణ రాష్ట్ర భూ సేకరణ (కన్సెంట్ అవార్డు, స్వచ్ఛంద భూ సేకరణ, పునరావాసం మరియు పునరుద్ధరణ) నిబంధనలు2017 ప్రకారం భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని లేఖలో కలెక్టర్‌ను కోరారు. ఇందుకు సంబంధించిన ఫారం-బి, స్కెచ్‌లు, అనుబంధ పత్రాలను కూడా జత చేసినట్లు పేర్కొన్నారు. అలాగే ఈ లేఖ ప్రతులను పునరావాస కమిషనర్, టీఎస్ఐఐసీ వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, షాద్‌నగర్ ఆర్డీవో, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (భూ సేకరణ), కొత్తూరు తహసీల్దార్ తదితర అధికారులకు సమాచారం కోసం పంపినట్లు లేఖలో వివరించారు.ఈ పత్రం వెలుగులోకి రావడంతో సిద్దాపూర్ ప్రాంతంలో కాలుష్యకర పరిశ్రమల ఏర్పాటుకు భూ సేకరణ చేపట్టాలని ఈ లేఖ సారాంశం.
ఇక ఇటీవల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం 641 జీవో వీటికి అనుసంధానం చేస్తూ ఇచ్చారు. గతంలో వచ్చిన మొదటి జీవో ఆ తదుపరి ఉత్తర్వులు వీటికి సంబంధించిన మొత్తం లింకులు బయటపెడితే సిద్ధాపూర్ కు ద్రోహం చేసింది అసలు ఎవరో వేరేగా చెప్పనక్కర్లేదు. ముందుగా కాలుష్యకర పరిశ్రమలను సిద్ధపూర్ లో ఏర్పాటు చేయాలని శ్రీకరం చుట్టింది టిఆర్ఎస్ పార్టీ అయితే దానిని 641 జీవోతో కొనసాగించింది కాంగ్రెస్.ఇక ఈ రెండు పార్టీలు దొందు దొందేనని ఆరాటపడుతున్నది బిజెపి.ప్రజలు మాత్రం ఎవరు సహాయం చేస్తారని అన్ని పార్టీల నాయకులను బ్రతిమలాడుతూ అందరూ పిలిచిన ఆందోళనలకు హాజరవుతూ న్యాయం కోసం ప్రశ్నిస్తున్నారు. సిద్దాపూర్ వ్యవహారంలో నమ్మలేని నిజాలు ఈ విధంగా ఉన్నాయి.

### ఇకపోతే...

రాజధానిలో అక్కడ పారిశ్రామిక ప్రగతి లేకపోగా జవహర్ నగర్ కు సంబంధించిన చెత్తని ఇక్కడికి తెచ్చి రీసైక్లింగ్ చేస్తామని చెప్తుండడంతో దీనివల్ల ఇక్కడ వ్యవసాయానికి కాలుష్యక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉండడం, రియల్ ఎస్టేట్ లలో అగ్రగామిగా ఉన్న కొత్తూరు, నందిగామ,షాద్ నగర్ మండలాలలో భూముల ధరలు పడిపోయే అవకాశం ఉండడంతో పాటు వ్యవసాయం ఆగమైపోతుంది, ప్రజల ఆరోగ్యాలు నాశనం అవుతాయి, అన్నింటికీ మించి ఈ ప్రాంత అభివృద్ధి పాతాళానికి వెళుతుందనే ఆందోళన రోజు రోజుకు ఉతృతం అవుతుంది.ఈ నేపథ్యంలోనే అక్కడి ప్రజలకు మద్దతుగా కాంగ్రెస్, ప్రతిపక్షాల నాయకులు కూడా ఆందోళనకు ముందుకు రావడం, మీ ప్రభుత్వం చేసింది అంటే కాదు మీ ప్రభుత్వం చేసింది అంటూ అన్ని పక్షాలు ప్రస్తుత ప్రభుత్వంతోనే పోరాటానికి దిగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.మరి ఈ పోరాటం ఎక్కడి దాకా వెళుతుంది..? డంప్ యార్డ్ సమస్యకు పరిష్కారాన్ని చూపగలుగుతుందా..అన్నది వేచి చూడాలి. ఇప్పుడు చెప్పండి అధికారులు ఏం చేయాలి..ప్రజలు ఏం చేయాలి.. నాయకులు ఏం చేయాలి.. మీడియా ఏం చేయాలి..?









సిద్ధాపూర్ వ్యవహారంపై 2018లో విడుదలైన కొన్ని కీలక పత్రాలు..

# కాంగ్రెస్ పార్టీలో ఉన్నందుకు సిగ్గుపడుతున్నా..!

**రెండు లక్షల మందితో రేవంత్ రెడ్డి ఇంటిముందు ధర్నా చేస్తాం**

**కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి హెచ్చరిక**

**పనికిమాలిన అధికారులను సలహాదారులుగా పెట్టుకున్నావ్**

**కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పాపానికి మా నెత్తిన చెత్త పోస్తున్నావ్**

**ఎమ్మెల్యే శంకరన్నను గెలిపిస్తేనే నువ్వు సీఎం సీట్లో కూర్చున్నావ్**

**పుండు ఒక దగ్గర ఉంటే మందు మరో దగ్గర వేయం**

**కొడితే దెబ్బ సరిగ్గా కొట్టాలి చస్తే సరిగ్గా చావాలి**

**ఏసీ రూముల్లో కూర్చుని నీకు చిత్తశుద్ధి ఉంటే జీవో రద్దుచేయ్**

**ఫ్యూచర్ సిటీ పక్కన 20 వేల ఎకరాల అటవీ భూమిలో డంపింగ్ యార్డ్ పెట్టుకో**

**షాద్ నగర్ నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డికి సొంత పార్టీలోనే ఎదురుదెబ్బ**

**షాద్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కొంప ముంచనున్న సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పాపానికి చెత్త తెచ్చి మా నెత్తిన పోస్తున్నావ్.. ఏం పాపం చేశామని మమ్మల్ని ఈ స్థితికి దిగజార్చుతున్నావు..
మేము కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తేనే శంకరన్న ఎమ్మెల్యే అయ్యిండు.. ఆయన ఎమ్మెల్యే అయితేనే నువ్వు సీఎం సీటులో కూర్చున్నావు..

**641 జీవో రద్దు చేయకపోతే**

ముఖ్యమంత్రి అని కూడా చూడకుండా నీ ఇంటి ముందు రెండు లక్షల మందితో ధర్నా చేస్తాం అంటూ సాక్షాత్తు రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏకంగా సీఎం రేవంత్ రెడ్డికే వార్నింగ్ ఇచ్చారు.ఇదేంటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నాడు అనుకుంటున్నారా..? అవును ఇది అక్షరాల నిజం.షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా 641 జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న జరిగిన అఖిలపక్షాల ఆందోళనలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. సిద్దాపూర్ నుండి షాద్ నగర్ ఆర్డీవో కార్యాలయానికి ఆందోళన బాట పట్టిన సందర్భంగా కాంగ్రెస్ నేత ఎల్లారం శేఖర్ రెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని ఆత్మ రక్షణలో పడేశాయి.
శేఖర్ రెడ్డి ఏమన్నారంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏసీ గదుల్లో కూర్చుని పనికిమాలిన అధికారులను సలహాదారులుగా నియమించుకొని ఏం చేయాలో అర్థం కాక చెత్త తెచ్చి మా పచ్చని గ్రామాల మీద పోస్తున్నాడని శేఖర్ రెడ్డి ఆక్రోశం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పాపానికి తను పార్టీలో ఉన్నందుకు సిగ్గుపడుతున్నానని ఆయన పేర్కొన్నారు. పుండు ఒకచోట ఉంటే మందు మరోచోట పెట్టబోమని సీఎం రేవంత్ రెడ్డి ఇంటిముందు రెండు లక్షల మందితో ధర్నా చేస్తానని స్వయంగా ప్రకటించడం గమనార్హం. కుడితే దెబ్బ సరిగ్గా కొట్టాలి చస్తే సరిగ్గా చావాలి అంటూ హాట్ కామెంట్స్ చేశారు.చిత్తశుద్ధి ఉంటే 641 జీవో రద్దు చేయాలని సవాల్ విసిరారు. ఎంతో అపురూపంగా ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేస్తున్న ముఖ్యమంత్రి దాని పక్కన 20వేల ఎకరాల అటవీ భూమి ఉందని దాన్ని డంపింగ్ యార్డ్ గా పెట్టుకుంటారు ఇంకేం చేసుకుంటారు చేసుకోవాలని సూచించారు. పచ్చని పంటలు పండే తమ ప్రాంతంలో ఎన్నో పల్లెలు తాండాలు పచ్చగా జీవిస్తున్నాయని ఇప్పుడు డంపింగ్ యార్డ్ పెట్టి మా జీవితాలు నాశనం చేయొద్దని విన్నవించారు. అవసరమైతే ఎమ్మెల్యే శంకరన్న ఇంటికి వెళ్లి ఆయన మద్దతు కూడా తీసుకొని డంపింగ్ యార్డ్ రద్దు జరిగేలా తాము కృషి చేస్తామని అన్నారు. నియోజకవర్గంలో మంచి పనులు చేస్తున్న ఎమ్మెల్యే శంకరన్నకు ఈ డంపింగ్ యార్డ్ వల్ల చెడ్డ పేరు తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**పనికిమాలిన సర్వేలు పట్టించుకోకండి**

ఎవరో ఇచ్చే పనికిమాలిన సర్వేలు పట్టించుకోవద్దని వాస్తవాలు తమ గ్రామాల్లోకి వచ్చి చూడాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తాను మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో చిత్తశుద్ధిగా పనిచేశానని ఎన్నికల నాటినుండి తాను కాంగ్రెస్ పార్టీకి పనిచేశానని సిద్దాపురం గ్రామం మెజార్టీ చూసుకో మీకు తెలుస్తుందని అన్నారు.ఓట్లు వేసిన పాపానికి మమ్మల్ని నాశనం చేయొద్దని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఉండాలంటే సిగ్గనిపిస్తుందని అన్నారు.జీవో రద్దు కోసం తను చావనైనా చస్తానని దీనిని ముందుకు సాగనివ్వబోనని అన్నారు. తెలంగాణ సాధించుకోవడానికి ఎలాగైతే పోరాడాము ఇప్పుడు కూడా అలాగే పోరాడడానికి వెనకాడబోమని అన్నారు. మోసాలు చేయడం మాకు రాదని కష్టపడి పని చేసుకుని బతుకుతామని మా బతుకులు ఆగం చేయొద్దని ఎల్లారం శేఖర్ రెడ్డి ఆందోళన సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డిని ప్రాధాయపడ్డారు. పార్టీ అధిష్టానం కూడా మంచితనంగా ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని జరిగే నష్టాన్ని నివారించుకోవాలని సూచించారు. ఒక నెల రోజులుగా మా ప్రాంతంలో డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా కుక్కల్లా తిరుగుతున్నామని దొంగల్లా ప్రజలకు మొహం చూపించలేక ఇంట్లో కూర్చుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో తాము నిజాయితీగా పని చేస్తున్నామని ఒక వంద రూపాయలు కూడా లంచం తీసుకోలేదంటూ శేఖర్ రెడ్డి తన ఆక్రందన వ్యక్తం చేశారు.
స్వయంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శేఖర్ రెడ్డి సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధిష్ఠానం ఇలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. రేవంత్ రెడ్డికి ఆందోళన సాక్షిగా వార్నింగ్ ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం కూడా ఇలా స్పందిస్తుందో చూడాలి

## గుమ్మడిదొడ్డి గ్రామంలో బాలవికాస బోర్‌వెల్ ప్రారంభం



**వాజేడు,జులై 15,(ప్రజావినికిడి):** గుమ్మడిదొడ్డి గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించే లక్ష్యంతో బాలవికాస్, ఎడ్యుకేషన్ అండ్ డవలెప్ మెంట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గుమ్మడిదొడ్డి గ్రామంలో నూతన బోర్‌వెల్ ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమానికి బాలవికాస్ సంస్థ ప్రతినిధి ప్రశాంత్,కాఫెడ్ సంస్థ డైరెక్టర్ బ్రదర్ కె.లూర్దు రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీ సర్పంచ్ బోదేబోయిన భరత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి , గ్రామ పెద్దలు, మహిళలు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, గ్రామంలో తాగునీటి సమస్యను గుర్తించి బోర్‌వెల్ ఏర్పాటు చేసిన బాలవికాస్ సంస్థకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కాఫెడ్ సంస్థను కూడా అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ విక్రాంత్ బాబు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ బాబు ఎట్టి లక్ష్మాయ్య ఇతర ప్రజాప్రతినిధులు ప్ర, ప్రముఖులు పాల్గొని గ్రామాభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ బోర్‌వెల్ ద్వారా గుమ్మడిదొడ్డి గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రావడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఏజెన్సీలో వలస నిరోధిక చట్టం అమలు చేయాలి

**జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర**

**వలస గిరిజనేతరులరా గో బ్యాక్..**



**వాజేడు,జులై 15,(ప్రజావినికిడి):**
ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ వలసలను నిరోధించాలని,పూనెం సాయి దొర అధికారులను డిమాండ్ చేశారు.మంగళవారం వాజేడు మండలం పరిధిలోని ఆదివాసీ గ్రామాలను పర్యటిస్తూ,మోరుమూరు గ్రామంలో ఆదివాసులతో సమావేశమై గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ.5వ షెడ్యూల్ భూభాగం లోకి వలస గిరిజనేతరులు అక్రమంగా వచ్చి ఆదివాసి చట్టాలపై దాడులు చేస్తూ, ఏజెన్సీ భూములన దౌర్జన్యంగా అక్రమించుకుంటున్నారని ఆయన మండిపడ్డారు.1/70,పిసా చట్టాలను వలస తూట్లు పొడుస్తున్నారని,వలస నిరోధిక చట్టం అధికారులు పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగంలో 5 షెడ్యూల్ ప్రాంతంలో పొందుపరచిన ఆదివాసీ చట్టాలను అధికారులు,పాలకులు ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు.ఏజెన్సీ ప్రాంతం పూర్తిగా మైనార్టీలో పడిపోయే ప్రమాదం పొంచి ఉందని,1/70 పిసా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఎందుకు ప్రస్తావించడం లేదని ఎద్దేవా చేశారు.ఆదివాసి రిజర్వేషన్ తోనే ఆదివాసి ఎమ్మెల్యేలు గెలుపొంది ఆదివాసి జాతికేశీ ద్రోహం చేస్తారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.ఏజెన్సీ ప్రాంతంలోకి రాజకీయ పార్టీల అండదండలతోనే వలసలు పేరిగిపోతున్నాయని,వలస గిరిజనేతలకు రాజకీయ పార్టీలే అండగా నిలుస్తున్నారని,అందుకే ఏజెన్సీ ప్రాంతంలోకి రాజకీయ పార్టీలను రాకుండా అడ్డుకోవాలని ఆదివాసీలకు పిలుపునిచ్చారు.వలస నిరోధిక చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి వలస గిరిజనేతరులను మైదాన ప్రాంతానికి తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి రోజు ఆదివాసీ గూడేలు పర్యటించి ఆదివాసీ సమాజాన్ని చైతన్య చేసి,వలస గిరి నేతరులని తరిమి కొడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బాబు.మడకం తిరుపతి, సుధాకర్,మహేష్,రాజ్ కుమార్,వంశి,ఆదివాసీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జై శ్రీరామ్ సేవా సమితి అధ్యక్షులు ఠాగూర్ ఉపేందర్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం





**కొత్తపేట,(ప్రజావినికిడి):**
కొత్తపేట డివిజన్ పరిధిలోని మోహన్ నగర్ చౌరస్తా వద్ద శ్రీ రామ సేవా సమితి ఆధ్వర్యంలో ఉపేందర్ సింగ్ చౌహాన్ ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ నాయకోటి పవన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ నాయకోటి పవన్ కుమార్ అన్నప్రసాద పంపిణీ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ, అన్నదానం మహాదానం అని మన భారతీయ సంస్కృతి చెబుతుందని, ఆకలితో ఉన్న వారికి భోజనం పెట్టడం కన్నా గొప్ప దానం మరొకటి లేదని అన్నారు.సమాజ సేవా భావంతో ఇటువంటి అన్నప్రసాద కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. బిజెపి పార్టీ రంగారెడ్డి డిస్టిక్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఠాగూర్ ఉపేందర్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలు నుండి ఇక్కడ అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారుగా 500 మంది పైగా పాల్గొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి. సంగ్రామ్ బిజెపి కొత్తపేట డివిజన్ వైస్ ప్రెసిడెంట్ డి. సంగ్రామ్,ప్రవీణ్ కుమార్, మల్లికార్జున్, భాను ప్రకాష్, భరత్ రాజ్, వీరేష్,తనుష్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటో సీజ్..

**దందాకు పరోక్షంగా సహకరిస్తున్న సివిల్ సప్లై అధికారులు..?**

**దాడులు చేయకుండా మాఫియాకు అండగా నిలుస్తున్నారా.?**

**బాలాపూర్ లో జర్నలిస్టుల చొరవతో ఆటో పట్టివేత..**

**డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం అక్రమ బియ్యం బబ్లు, యూసఫ్ దే**






**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
ప్రజలకు అందాల్సిన పేదల రేషన్ బియ్యం అక్రమ రవాణా మళ్లీ జోరందుకుంది. మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో టీఎస్08యూఎల్9896 నంబర్ గల ఆటోలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని జర్నలిస్టులు గుర్తించి పోలీసులకు అప్పగించడం కలకలం రేపింది. ఈ ఘటనతో అక్రమ రేషన్ బియ్యం మాఫియా కార్యకలాపాలు మరోసారి వెలుగులోకి వచ్చాయి.
పోలీసుల ఎదుట ఆటో డ్రైవర్ చేసిన వ్యాఖ్యలు మరింత సంచలనంగా మారాయి. తాను తరలిస్తున్న బియ్యం “డాన్ బబ్లు,యూసఫ్ “కు చెందినదేనని చెప్పినట్లు సమాచారం.ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి అసలు సూత్రధారులను బయటకు తీసుకురావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.
రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నట్లు పదేపదే ఆరోపణలు వస్తున్నప్పటికీ రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారులు మాత్రం దాడులు నిర్వహించకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. బొంగులూరు గేటు (మంగళపల్లి), పెద్ద అంబర్‌పేట ప్రాంతాల్లో బహిరంగంగానే రేషన్ బియ్యం కొనుగోలు,నిల్వ, తరలింపు జరుగుతోందని స్థానికులు చెబుతున్నా అధికారుల స్పందన లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.
ఈ పరిస్థితుల నేపథ్యంలో అక్రమ రేషన్ బియ్యం సరఫరాదారులతో కొంతమంది అధికారులకు ముందస్తు ఆర్థిక ఒప్పందాలు ఉన్నాయా.? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.తరచూ సమాచారం అందుతున్నా దాడులు లేకపోవడం, అక్రమ రవాణా నిరాటంకంగా కొనసాగడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.
గతంలో సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ దాడులతో అక్రమ దందాకు కొంతమేర అడ్డుకట్ట పడినప్పటికీ, ప్రస్తుతం మళ్లీ అదే మాఫియా రెచ్చిపోతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు, మీర్‌పేట పోలీసులు సంయుక్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమ రవాణా కేంద్రాలపై రేషన్ బియ్యం దాన్లుగా పేరు పొందుతున్న బబ్లు,యూసఫ్ గోదాములను గుర్తించి ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి వరుస దాడులు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.
ప్రభుత్వం పేదల కోసం కేటాయిస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా మళ్లించి కోట్ల రూపాయలు ఆర్జిస్తున్న మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇందులో ప్రమేయం ఉన్న వారెవ్వరైనా చట్టం ముందు నిలబెట్టాలని ప్రజలు కోరుతున్నారు. అయితే,డ్రైవర్ ఉమర్ ఇచ్చిన సమాచారం మేరకు నిర్వాహకులు బబ్లు,యూసఫ్ పై కేసులను నమోదు చేయాలని దానితో కొంతమేర కట్టడి అవుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. కేసు నెంబర్ 949/2026 కేసు నమోదు చేసినట్లు మీర్ పేట పోలీసులు తెలిపారు.

## చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో జనప్రియ ఎలిసియం విల్లాస్ ప్రారంభం






**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**రంగారెడ్డి జిల్లా బాటసింగారంలో జనప్రియ సమస్త ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఎలిసియం విల్లా ప్రాజెక్టుకు ఆదివారం నాడు ఘనంగా శ్రీకరం చుట్టారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాజెక్టు విజయవంతం కావాలని ఆశీర్వదించారు. శాసన మండలి సభ్యుడు (ఎమ్మెల్సీ) గుత్త సుఖేందర్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రాజెక్టును ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జనప్రియ సంస్థ చైర్మన్ రవీందర్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి కిరణ్ రెడ్డి, డైరెక్టర్ బాల్ రెడ్డి, మాట్లాడుతూ, బాటసింగారంలోని సుందరమైన గుట్టల మధ్య సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో అత్యధిక సౌకర్యాలతో కూడిన 189 పూరిస్తాయి సెంట్రల్ ఎయిర్ కండిషన్ విల్లాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు.నాణ్యత ఆధునిక నిర్మాణ ప్రమాణాలు, విశాలమైన పచ్చదనం, భద్రత ఏర్పాట్లతో ఈ ప్రాజెక్టును రూపొందించుచున్నామని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ఆహ్వానితులు, రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన ప్రముఖులు కొనుగోలుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# పల్నాడు జిల్లాలో విషాద ఘటన

## పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య



**పల్నాడు,జూలై 14 (ప్రజావినికిడి):**
పల్నాడు జిల్లాలోని వినుకొండ మండలం విఠంరాజుపల్లిలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఓ తల్లి తన ఇద్దరు పిల్లలను హత్య చేసి, తానూ ఆత్మహకు పాల్పడింది. తల్లి నక్క భారతి(28) తన ఇద్దరు కుమారులు హేమంత్ రెడ్డి(5), తేజ(3)ను హత్య చేసిన అనంతరం తాను ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమిక సమాచారం వెలుగులోకి వచ్చింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతిచెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటన గురించి తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకోగా, కుటుంబ సభ్యుల రోదనలు హృదయాలను కలిచివేశాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు లేదా ఇతర వ్యక్తిగత కారణాల వల్లే ఈ ఘటన జరిగిందా అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. ప్రస్తుతం పోలీసులు అన్ని ఆధారాలను పరిశీలిస్తూ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# వియత్నాం నుంచి ముగ్గురి డెడ్ బాడీల రాక

## శంషాబాద్‌లో ప్రత్యే అంబులెన్స్‌ల ద్వారా తరలింపు

## ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**అమరావతి,జూలై 14 (ప్రజావినికిడి):** వియత్నాంలో జరిగిన పడవ ప్రమాదంలో మృతిచెందిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురి మృతదేహాలు మంగళవారం ఉదయం 7:30 గంటలకు హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం కార్గో టెర్మినల్‌కు చేరుకున్నాయి. మృతుల్లో కడప జిల్లాకు చెందిన శ్రీధర్, మచిలీపట్నానికి చెందిన జయశ్రీ, హిందూపురానికి చెందిన రవితేజ ఉన్నారు. మృతదేహాలను భారత్‌కు తీసుకురావడానికి అవసరమైన అన్ని చట్టపరమైన పక్రియలను ముంబైలో పూర్తి చేసిన తర్వాత కుటుంబసభ్యులకు అధికారులు నేరుగా అప్పగించారు. అనంతరం శంషాబాద్ విమానాశ్రయం నుంచి వారి స్వస్థలాలకు తరలించే ఏర్పాట్లు చేశారు. ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ.. కుటుంబసభ్యులకు, సన్నిహితులకు ధైర్యం చెప్పారు. మృతదేహాలను వారి స్వస్థలాలకు పంపించే పక్రియను స్వయంగా పర్యవేక్షించారు. హైదరాబాద్ నుంచి కడప, మచిలీపట్నం, హిందూపురం ప్రాంతాలకు మృతదేహాలను తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత అంబులెన్స్ సదుపాయం కల్పించింది. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

# ఇంద్రకీలాద్రిపై పెరిగిన రద్దీ

## అమ్మవారి దర్శనానికి పెరిగిని భక్తుల రాక



**విజయవాడజూలై 14 (ప్రజావినికిడి)::** ఆషాడం మొదలు కానుండడంతో బెజవాడ ఇంద్రకీలాద్రిపై శ్రీ కనకదుర్గమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. అమావాస్య మంగళవారం కూడా మంచిదన్న భావనతో అమ్మవారిని దర్శించుకునేందుకు భారీగా తరలి రావడంతో భక్తజన సందోహంతో కళకళలాడింది. తెల్లవారు ఝాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి దర్శనానికై తరలి వచ్చారు. అమ్మవారి ప్రసాదాలను కూడా భక్తులు పెద్ద ఎత్తుననే స్వీకరించారు. దర్శనం అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరిస్తూ భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యూలైన్ల నిర్వహణ, తాగునీరు, ప్రసాదాల పంపిణీ, భద్రత, వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. ఆషాఢ మాసంలో ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ రోజురోజుకూ పెరుగుతుండటంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారి దర్శనం, ప్రసాద సేవ, అన్నదానం, తలనీలాల సమర్పణతో ఆదివారం ఇంద్రకీలాద్రి భక్తి పారవశ్యంతో కళకళలాడింది. భక్తులందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తూ ఆలయం నుంచి ఆనందంగా తిరుగు ప్రయాణం అయ్యారు.

# మీరు పాపం చేసి మా మీద నెడతారా..!

**కొత్తూరు ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ,కాంగ్రెస్ నేత ఎం. శివశంకర్ గౌడ్**

**సిద్దాపూర్ భూములు కాలుష్య పరిశ్రమల తరలింపుపాపం "బిఆర్ఎస్ దే"**

**2018 టీఎస్ఐఐసీ పత్రాలలో మీరు సిద్ధాపూర్ కు చేసిన అన్యాయం కనిపించలేదా..?**

**ఇందిరమ్మ ఇచ్చిన భూములను బిఆర్ఎస్ పరిశ్రమల ఏర్పాటు పేరుతో లాక్కున్నారు**

**బినామీ పేర్లతో అదే భూముల్లో 9 కోట్లు అడ్డంగా దోచుకున్నారు**

**అధికారంలో ఉన్న ప్రజల పక్షానే..**





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ఆనాడు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం సిద్ధాపూర్ పేద ప్రజల భూముల విషయంలో అన్యాయంగా వ్యవహరించి కాలుష్యకార పరిశ్రమల తరలింపు పేరుతో వాటిని లాక్కుని చివరకు అదే భూములను బినామీ పేర్లతో 9 కోట్ల రూపాయలు వసూలు చేసి నాయకులు జేబులు నింపుకున్నది నిజం కాదా అని కొత్తూరు ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ ఎం. శివ శంకర్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న జరిగిన సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమం సందర్భంగా ఆయన పలు విషయాలు మీడియాకు వివరించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి ప్రధాని ఇందిరమ్మ పేద ప్రజలకు 200 ఎకరాలకు పైగా భూములను పంపిణీ చేస్తే ఆ భూములను కెసిఆర్ ప్రభుత్వం అడ్డంగా లాక్కుని దోచుకుందని అన్నారు. హైదరాబాద్ నగరం వెలుపల కాలుష్యకార పరిశ్రమల ఏర్పాటు పేరుతో సిద్దాపురం గ్రామాన్ని ఎంచుకొని ఆ భూములను ప్రజల నుండి బలవంతంగా లాక్కొని అందులో కాలుష్యకర పరిశ్రమలకు ఆనాటి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని శివశంకర్ గౌడ్ అన్నారు. అంతేకాదు సదరు భూముల్లో 90 ఎకరాలలో బినామీ పేర్లు సృష్టించిన బిఆర్ఎస్ నాయకులు కొందరు 9 కోట్ల రూపాయలకు పైగా దండుకొని జేబులో నింపుకున్నారని శివశంకర్ గౌడ్ విమర్శించారు.

**ఇది నిజం కాదా..?**

2018 టీఎస్ఐఐసీ పత్రాలకు సంబంధించి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ అనేక విషయాలు వెలుగులోకి తెచ్చారు. ఓఆర్ఆర్ వెలుపల కాలుష్య పరిశ్రమల ఏర్పాటుకు 233.10 ఎకరాల భూ సేకరణ ప్రతిపాదన రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో ప్రభుత్వ, అసైన్డ్ భూములను పరిశ్రమల పార్కు కోసం సేకరించాలన్న ప్రతిపాదన వెనుక అసలు ఉద్దేశం కాలుష్య పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వెలుపలికి తరలించడమేనని మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ విమర్శించారు. 2018 నాటి టీఎస్ఐఐసీ అధికారిక పత్రాలలో బిఆర్ఎస్ ప్రభుత్వ ఆనాటి బండారాన్ని బయటపెడుతున్నాయని అన్నారు. 2018 జూలై 24న టీఎస్ఐఐసీ ల్యాండ్స్ వింగ్ విడుదల చేసిన ఇంటర్ ఆఫీస్ మెమోతో పాటు జోనల్ మేనేజర్ డి.రవి జిల్లా కలెక్టర్‌కు పంపిన ఫారం-బీ పత్రంలో, సిద్దాపూర్ గ్రామ సర్వే నంబర్లు 361, 252, 278లో మొత్తం 233 ఎకరాల 10 గుంటల ప్రభుత్వ,అసైన్డ్ భూమిని పరిశ్రమల పార్కు కోసం సేకరించాలని కోరారనీ ఈ పత్రాల్లో ఓఆర్ఆర్ వెలుపల కాలుష్య పరిశ్రమలను తరలించడం అనే ఉద్దేశాన్ని స్పష్టంగా పేర్కొన్నారన్నారుఇందుకోసం భూమి గుర్తింపు పూర్తయిందని, భూ సేకరణ ప్రక్రియను తెలంగాణ భూ సేకరణ చట్టం-2017 ప్రకారం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆనాడు కోరినట్టు ఆధారాలతో సహా నిరూపిస్తానని చెప్పారు. అలాగే పరిశ్రమల ప్రాజెక్టును భూ సేకరణ చట్టంలోని కొన్ని నిబంధనల నుంచి మినహాయించాలని ప్రభుత్వం పరిశ్రమలు, వాణిజ్య శాఖకు 2018 జూలై 23న లేఖ రాసినట్లు కూడా పత్రాల్లో ప్రస్తావించారనీ గుర్తు చేశారు. ఇక జత చేసిన వివరాల ప్రకారం సిద్దాపూర్ గ్రామాల పరిధిలో మొత్తం 330.34 ఎకరాల భూమి అందుబాటులో ఉండగా, అందులో 233.10 ఎకరాలు అసైన్డ్ భూమి,97.24 ఎకరాలు ప్రభుత్వ భూమిగా నమోదైనట్లు పేర్కొన్నారు.ఈ అధికారిక పత్రాలు వెలుగులోకి రావడంతో సిద్దాపూర్ భూముల సేకరణ ప్రతిపాదన, కాలుష్య పరిశ్రమల తరలింపు అంశంపై ప్రజలు వాస్తవాలు తెలుసుకొని బిఆర్ఎస్ పార్టీని నిలదీయాలని అన్నారు.

**అధికారంలో ఉన్న ప్రజల పక్షానే..**

కాంగ్రెస్ పార్టీకి రాజకీయాలు ఈ సమయంలో అనవసరమైనప్పటికీ ప్రజలకు వాస్తవాలు తెలపడానికి తాను పూర్తిస్థాయిలో కృషి చేస్తానని శివశంకర్ గౌడ్ స్పష్టం చేశారు.
అధికారంలో తమ పార్టీ ఉన్నప్పటికీ ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ సహించబోమని ప్రభుత్వాన్ని మెప్పించి ఒప్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ఈ ప్రాంతంలో 641 జీవో లేకుండా డంపింగ్ యార్డ్ రాకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. కేవలం స్వార్ధ రాజకీయాలు అనైతిక వ్యవహారాలతో కాంగ్రెస్ పార్టీని అప్రతిష్టపాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు

# తరగతిగది పై పెచ్చులు మీద పడి మహిళకు గాయాలు..

## మండలంలోని కిషన్ నగర్ గ్రామ పాఠశాలలో ఘటన





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**నియోజకవర్గంలోని ఫరుక్ నగర్ మండలం కిషన్ నగర్ గ్రామ ఉన్నత పాఠశాలలో తరగతిగదిని శుభ్రం చేస్తున్న మహిళపై గదిలోని పై పెచ్చులు ఊడి మీద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి.. వివరాల్లోకెళ్తే పాఠశాలలో స్వీపర్ గా పనిచేస్తున్న వెంకటమ్మ దినచర్యలో భాగంగా ఉదయం తరగతిగదిని శుభ్రం చేస్తుండగా పై పెచ్చులు మీద పడటంతో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి..వెంటనే స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించారు.

**విద్యాశాఖ అధికారులను పలుమార్లు కోరిన ఫలితం శూన్యం**

ఉన్నత పాఠశాలలో చాలా మేరకు శిథిలావస్థకు చేరిన తరగతుల గదులు కలవని.. అదనపు తరగతి గదులు నిర్మించాలని,శిథిలావస్థలో ఉన్న తరగతులకు మరుమతులు చేయించాలని పలుమార్లు విద్యాశాఖ అధికారులను, నాయకులను కోరిన పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. శిథిలావస్థలో ఉన్న తరగతి గదిలో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నప్పుడు ఇలాంటి సంఘటన చోటు చేసుకుంటే ఎవరు బాధ్యులని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు ఉన్నత పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుతున్నారు.

# అక్రమ రేషన్ బియ్యం గోదాంపై మెరుపు దాడి..

**ఆదిబట్లలో భారీగా పీడీఎస్ బియ్యం స్వాధీనం..**

**రెండు లారీల్లో లోడుతో పాటు గోదాంలో నిల్వలు..**

**మొత్తం సుమారు 919 బస్తాలు పట్టివేత..**



**హైదరాబాద్, (ప్రజావినికిడి):** విశ్వసనీయ సమాచారం మేరకు అధికారులు ఆదిబట్లలోని టాటా కన్సల్టెన్సీ ప్రాంతంలో ఉన్న ఓ గోదాంపై మెరుపు దాడులు నిర్వహించి భారీ ఎత్తున అక్రమంగా నిల్వ చేసిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో మొత్తం సుమారు 919 బస్తాల పీడీఎస్ బియ్యం లభ్యమవడం కలకలం రేపింది.
అధికారుల వివరాల ప్రకారం, గోదాంలో తనిఖీలు నిర్వహించగా జీజే 01 బీవై 3403 నంబర్ గల లారీలో బహురంగుల ప్లాస్టిక్ సంచుల్లో నింపిన సుమారు 524 బస్తాల పీడీఎస్ బియ్యం పూర్తిగా లోడ్ చేసి సిద్ధంగా ఉంచినట్లు గుర్తించారు. అలాగే టీజీ 13 టీ 2573 నంబర్ గల అశోక్ లేలాండ్ వాహనంలో మరో 65 బస్తాలు లోడ్ చేసి ఉన్నట్లు గుర్తించారు. అదేవిధంగా టీజీ 12 టీ 3148 నంబర్ గల మరో ఖాళీ అశోక్ లేలాండ్ వాహనం కూడా గోదాం వద్ద లభ్యమైంది.గోదాం లోపల అదనంగా సుమారు 330 బస్తాల పీడీఎస్ బియ్యం నిల్వ చేసి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో వెంటనే ఆదిబట్ల పోలీస్ స్టేషన్ సిబ్బందికి సమాచారం అందించి, స్వాధీనం చేసుకున్న బియ్యం, వాహనాలను పోలీసుల ఆధీనంలో భద్రపరిచారు. గోదాం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు పికెట్‌ను కూడా ఏర్పాటు చేశారు.
రేపు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన డిప్యూటీ తహసీల్దార్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) సంఘటనా స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించడంతో పాటు ఆదిబట్ల పోలీస్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.
ఈ దాడిలో ఆదిబట్ల సబ్ ఇన్‌స్పెక్టర్ అజయ్ బాబు, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ నరసింహా రెడ్డితో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అక్రమ రేషన్ బియ్యం రవాణా, నిల్వలపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు.




# వేంకటేశ్వర స్వామిగా రాజేంద్రప్రసాద్

రాజేందప్రసాద్, శ్రీకాంత్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'మిస్టర్ మిడిల్ క్లాస్' . జి.నాగేశ్వరరావు దర్శకత్వం వహించిన ఈ సినిమా జులై 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో వేంకటేశ్వర స్వామిగా రాజేందప్రసాద్ నటించగా.. భక్తుడిగా శ్రీకాంత్ కనిపించనున్నారు.

-------

# తదుపరి ప్రాజెక్టులపై నాగచైతన్య దృష్టి

## సోషల్ మీడియా ప్రచారాలను తిప్పికొట్టిన టీమ్

అక్కినేని నాగచైతన్య తదుపరి ప్రాజెక్టులపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు వైరల్ అవుతున్నాయి. అధికారిక ప్రకటన ఏదీ లేకపోయినా, ఆయన కొత్త సినిమాల లైనప్ గురించి ఎంటర్‌టైన్‌మెంట్ పేజీలు, సినీ వర్గాలకు చెందిన సోషల్ మీడియా ఖాతాల్లో వరుస పోస్టులు దర్శనమివ్వ డంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా ఇద్దరు కొత్త దర్శకులతో చైతన్య సినిమాలు చేయబోతున్నారనే ప్రచారం హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం 'వృషకర్మ' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న నాగచైతన్య, ఆ తర్వాత పూర్తిస్థాయి హారర్ థ్రిల్లర్‌లో నటించనున్నట్లు ప్రచారం జరిగింది. మసూద చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సాయి కిరణ్ చెప్పిన కథను చైతన్య ఇప్పటికే విన్నారని, ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ బ్యానర్‌పై ఈ సినిమా రూపొందే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొట్టాయి. కథ నచ్చడంతో కేవలం తుది నిర్ణయం మాత్రమే మిగిలి ఉందని కూడా సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అంతేకాకుండా బెదురులంక దర్శకుడు క్లాక్స్ దర్శకత్వంలోనూ నాగచైతన్య ఓ కొత్త కాన్సెప్ట్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనే వార్తలు కూడా వైరల్ అయ్యాయి. 'వృషకర్మ' షూటింగ్ పూర్తయ్యాక ఈ ఏడాది చివర్లో ఆ సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశముందని పలు కథనాలు పేర్కొన్నాయి. వరుసగా ఇద్దరు కొత్త తరహా దర్శకుల పేర్లు వినిపించడంతో అభిమానులు ఈ ప్రాజెక్టులపై ఆసక్తి చూపడం ప్రారంభించారు. అయితే సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ ప్రచారానికి నాగచైతన్య టీమ్ స్పష్టత ఇచ్చింది. మసూద దర్శకుడు సాయి కిరణ్‌తో సినిమా ఖరారైందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని వెల్లడించింది. ఇప్పటివరకు ఇద్దరి మధ్య స్క్రిప్ట్ చర్చలు గానీ, అధికారిక సమావేశాలు గానీ జరగలేదని స్పష్టం చేసినట్లు సమాచారం. అలాగే క్లాక్స్‌తో సినిమా విషయంలో కూడా ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. కొత్త దర్శకుల నుంచి కథలు వింటున్న మాట నిజమే అయినప్పటికీ, ఏ ప్రాజెక్ట్‌కూ ఇంకా తుది ఆమోదం ఇవ్వలేదని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.



# రావ్ బహద్దూర్ అందరూ చూడాల్సిన మూవీ

## ప్రశంసలు కురిపించిన దర్శకుడు సందీప్ వంగా

ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఇటీవలే విడుదలైన 'రావ్ బహదూర్' చిత్రంపై ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా తన రివ్యూను పంచుకున్నారు. సినిమాను గొప్పగా తీసిన చిత్ర బృందాన్ని అభినందించారు. మనం సినిమాను ఎందుకు అంతగా ప్రేమిస్తామో మరోసారి గుర్తుచేసే అరుదైన చిత్రాల్లో 'రావు బహదూర్' ఒకటి. సినిమా ప్రేమికుడికి నాదొక చిన్న విన్నపం.. మీ జీవితంలోని మూడు గంటల సమయాన్ని 'రావ్ బహదూర్'కు ఇవ్వండి. కచ్చితంగా మీకు నచ్చుతుంది. అన్ని ప్రశంసలు అందుకునేందుకు దీనికి పూర్తి అర్హత ఉంది. వెంకటేశ్ మహా తక్కువ బ్జడెట్‌లో అద్భుతంగా రూపొందించారు. ఎంతో ధైర్యం, తనపై తనకు బలమైన నమ్మకం ఉన్న వాళ్లు మాత్రమే ఇలా తెరకెక్కించగలరు. ఇక సత్యదేవ్ తన నటనతో అదరగొట్టారు. ఇందులో ఎలాంటి అనవసరమైన హడావుడి లేదు, షార్ట్‌కట్‌లు లేవు. కేవలం స్వచ్ఛమైన కథ మాత్రమే కనిపిస్తుంది' అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇలాంటి సినిమాలను కచ్చితంగా సెలబ్రేట్ చేసుకోవాలని అన్నారు.

----------





# తుంబాడ్-2 లో ఆలియా

భారతీయ చలనచిత్ర రంగంలో అద్భుతమైన విజువల్స్, అద్భుతమైన కథాంశంతో కల్ట్ క్లాసిక్‌గా నిలిచిన హారర్ థ్రిల్లర్ చిత్రం 'తుంబాడ్'. ఈ సినిమా సీక్వెల్ 'తుంబాడ్ 2' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా, ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించి చిత్ర పరిశ్రమలో ఒక భారీ సంచలన అప్‌డేట్ వెలువడింది. బాలీవుడ్ స్టార్ నటి ఆలియా భట్ అధికారికంగా 'తుంబాడ్ 2' చిత్రబృందంలో చేరింది. ఈ విషయాన్ని సినిమా హీరో మరియు నిర్మాత సోహుమ్ షా సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడిస్తూ ఆలియాకు ఘన స్వాగతం పలికారు. ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది.. 'తుంబాడ్ 2' లోకి స్వాగతం ఆలియా భట్. ప్రళయం రాబోతోంది' అంటూ సోహుమ్ షా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఆలియాతో దిగిన ఫోటోలను పంచుకున్నారు. ఈ సినిమాలో భాగం కావడంపై ఆలియా భట్ సైతం హర్షం వ్యక్తం చేసింది. తాను మొదటిసారి 'తుంబాడ్' చూసినప్పటి నుంచి ఆ చిత్రం తన మనసులోనే ఉండిపోయిందని, ఇంతటి ప్రత్యేకమైన ప్రపంచంలోకి అడుగుపెట్టడం చాలా సంతోషంగా ఉందని ఆమె పేర్కొంది. సోహుమ్ షా, నవాజుద్దీన్ సిద్ధిఖీ వంటి అద్భుతమైన నటులతో కలిసి పనిచేయడానికి తాను ఎంతగానో ఎదురుచూస్తున్నట్లు తెలిపింది. ఇక 'తుంబాడ్ 2' లో ఆలియా భట్ పాత్ర కేవలం అతిథి పాత్రగా కాకుండా కథను మలుపు తిప్పే కీలకమైన రోల్‌గా ఉండబోతోంది. దాదాపు రూ.100 కోట్ల భారీ బ్జడెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ సీక్వెల్‌కు ఆదేశ్ ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 3, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



----

# తండ్రి విజయ్ కోసం సంజయ్ త్యాగం

## జననాయగన్ కోసం సిగ్మా మూవీ వాయిదా

విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ 'సిగ్మా'తో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విజయ్ సినిమా కోసం సంజయ్ తన సినిమాను వాయిదా వేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'జన నాయగన్' జులై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఏడు నెలల నిరీక్షణ అనంతరం వస్తోన్న ఈ సినిమా కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. దీనికి లైన్ క్లియర్ చేయడం కోసం సంజయ్ తన సినిమాను వాయిదా వేసుకుంటున్నారని సమాచారం.సందీప్ కిషన్ కథానాయకుడిగా రూపొందిన 'సిగ్మా' చిత్రాన్ని జులై 31న విడుదల చేయాలని మొదట భావించారు. 'జన నాయగన్' జులై చివరి వారంలో వస్తుండటంతో.. ఈ సినిమా విడుదలను ఆగస్టుకు వాయిదా వేసినట్లు సమాచారం. గతంలో సంజయ్ ఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. ఇది తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైన సినిమా అని చెప్పారు. ఆగస్టులో పెద్ద సినిమాలేవీ లేకపోవడంతో అప్పుడు రావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక అప్‌డేట్ రావాల్సి ఉంది. ఇక విజయ్ కుమారుడు సంజయ్‌కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కేవలం దర్శకుడిగానే కాకుండా త్వరలోనే నటుడిగా కూడా వెండితెరకు పరిచయం కానున్నట్లు సమాచారం. ప్రముఖ నిర్మాత జీకేఎమ్ తమిళ్ కుమారన్ తన సొంత బ్యానర్‌పై సంజయ్‌ను హీరోగా పరిచయం చేయనున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. విజయ్ సినిమాల నుంచి వైదొలగిన నేపథ్యంలో ఆయన కుమారుడు వెండితెరకు పరిచయం కానున్నట్లు వార్తలు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.




# 'తెలుగు సినిమా.. హిందీ సినిమా' ఇదేం విభజన? - అడివి శేష్

భాషల ఆధారంగా సినిమాలను విభజించే విధానంలో మార్పు రావాల్సిన సమయం ఆసన్నమైందని హీరో అడివి శేష్ అభిప్రాయపడ్డాడు. దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకునే సినిమాలను ఒకే భాషకు పరిమితం చేయడం సరైన విధానం కాదన్నాడు. దేశమంతా ఆదరించే కథలకు భాష అడ్డంకిగా మారకూడదని అభిప్రాయపడ్డాడు.ఇప్పటికీ 'హిందీ సినిమా', 'తెలుగు సినిమా', 'తమిళ సినిమా' అంటూ వేర్వేరుగా పిలుస్తూనే, మరోవైపు 'పాన్ ఇండియా సినిమా' అనే పదాన్ని ఉపయోగించడం ఆసక్తికరంగా అనిపిస్తోందని శేష్ చెప్పాడు. ఒక సినిమా దేశవ్యాప్తంగా ప్రేక్షకులతో భావోద్వేగ అనుబంధాన్ని ఏర్పరచగలిగితే దాని గుర్తింపును భాషతో ఎందుకు పరిమితం చేయాలని ప్రశ్నించాడు. కథలను భాషల గీతల్లో కాకుండా భారతీయ కథలుగా స్వీకరించినప్పుడే నిజమైన పాన్ ఇండియా సినిమా ఆవిష్కృతమవుతుందని అన్నాడు.

భాష అనేది భావాలను వ్యక్తీకరించే సాధనం మాత్రమేనని, అది ఎప్పుడూ పరిమితిగా మారకూడదని అడివి శేష్ పేర్కొన్నాడు. ఇప్పుడు ప్రేక్షకులు గతంతో పోలిస్తే ఎంతో మారిపోయారని చెప్పాడు. మంచి కథ ఎక్కడి నుంచి వచ్చినా ఆదరిస్తున్నారని, ప్రేక్షకుల ఆలోచనా విధానానికి తగ్గట్టు సినీ పరిశ్రమ కూడా మారాల్సిన అవసరం ఉందన్నాడు.సినీ సృష్టికర్తల బాధ్యత నిజాయతీతో కూడిన కథలను అందరికీ చేరేలా రూపొందించడమేనని శేష్ అన్నాడు. ఒక భాష మార్కెట్‌ను మాత్రమే లక్ష్యంగా పెట్టుకోకుండా దేశం మొత్తం సొంతం చేసుకునే సినిమాలను రూపొందించాలన్నదే తమ లక్ష్యమని చెప్పాడు.ప్రస్తుతం అడివి శేష్ నటించిన 'డెకాయిట్: ఏ లవ్ స్టోరీ' విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటించింది. అనురాగ్ కశ్యప్, ప్రకాశ్‌రాజ్, సునీల్, జైన్ మేరీ ఖాన్, అతుల్ కులకర్ణి కీలక పాత్రలు పోషించారు. అలాగే 'గూఢచారి'కి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న 'జీ2' చిత్రంలో కూడా అడివి శేష్ నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఇమ్రాన్ హాష్మీ, వామికా, మధు శాలిని ఇతర ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613